# కరీంనగర్ వార్త


కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 19, జనవరి 2025 | 16 పేజీలు


## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



16లో.. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



### పట్టణాల కంటే పల్లెలో అధికం

### అవగాహన కల్పించిన ఫలితం శూన్యం





2 లో..

# గంజాయి మత్తులో యువత

**కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త:** పాశ్చాత్య సంస్కృతి అదే ఈనాటి యువత అనుసరిస్తున్న వైఖరి... ఎవరో ఏదో చేశారు.. అలా చేస్తే వారు హీరో అవుతాము అనుకుంటున్నారో ఏమో కానీ విదేశీ సంస్కృతి వైపు అడుగులు వేస్తున్నారు...దేశాలు దాటి పల్లెలకు సైతం విస్తరిస్తున్న మాదక ద్రవ్యాలకు యువత పెద్ద ఎత్తున బానిస అవుతున్నారు..గంజాయి మత్తు పట్టణాలు,పల్లెలు అని తేడా లేకుండా విస్తరిస్తోంది....నానాటికీ దేశంలో సాంకేతిక రంగం పరుగులు పెడుతుంది..అభివృద్ధి అందిపుచ్చుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరుకోవాల్సిన యువత అటువైపుగా అడుగులు వేయకుండా దుష్ప్రభావాలు కలిగించే విధానాల వైపు అడుగులు వేస్తున్నారు... అందులో ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు...

## పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు



16లో..

### రోజంతా మండలంలో బిజి బిజీగా గడిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండలంలో శనివారం రోజున రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనుల్లో రోజంతా బిజి బిజీగా గడిపారు. ఇందులో భాగంగా నవాబుపేట గ్రామంలో అంగన్ వాడీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, కొండాపూర్ గ్రామంలో సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన, సుందరగిరి గ్రామంలో సీసీ రోడ్, డ్రైనేజీ, బీటి రోడ్ (సింగిల్) నిర్మాణానికి శంకుస్థాపన, చిగురుమామిడిలో సీసీ రోడ్, డ్రైనేజీ, బీటి రోడ్ (సింగిల్), బీటి రోడ్ డబుల్, నర్సింహులపల్లిలో అంగన్‌వాడీ నూతన భవన..

## మావోయిస్టు అగ్రనేత

# దామోదర్ మృతి?



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** మావోయిస్టు అగ్రనేత ( తెలంగాణా రాష్ట్ర కమిటీ సభ్యుడు మిలటరీ చీఫ్) దామోదర్ ఆలియాస్ బడే చొక్కారావు శుక్రవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజాపూర్ జిల్లా ఊసురు పోలీస్ స్టేషన్ పరిధిలోని పూజరి కాంకేర్ అటవీప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందినట్లు మావోయిస్టు దక్షణ బస్తర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగనది పేరుతో పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి బీజాపూర్ సుకుమ దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా సిఆర్పీఎఫ్ ఉమ్మడి బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. మావోల వేటే లక్ష్యంగా భీమారంపాడు నుండి వందల మంది భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.

2లో..

### పూజరికాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పులు

### ఘటనలో 18 మంది మావోయిస్టులు మృతి

### సౌత్ బస్తర్ డివిజన్ కమిటి కార్యదర్శి పేరిట లేఖ విడుదల

# గంజాయి మత్తులో యువత

మొదటి పేజి తరువాయి..

కరీంనగర్ జిల్లాలో ప్రధానంగా 16 మండలాల్లో ఉన్నటువంటి గ్రామాలు,ప్రాంతాల్లో ప్రధానంగా యువతతో పాటు 12 సంవత్సరాలు పైబడిన వారు కూడా మత్తు పదార్థాలు సెవిస్తున్నట్లు సమాచారం...పట్టణాల కంటే పల్లెలో ఉన్నవారు మత్తు పదార్థాలకు అధికంగా బానిస అవుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి... ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే యువత పెద్ద ఎత్తున అనారోగ్యాల బారిన పడటమే కాకుండా శరీరంలోని అవయవాలు ఒక్కొక్కటిగా పాడైపోయే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు..

**చీకటి పడితే మత్తులో:**

గంజాయి వినియోగంతో పట్టణాలు,పల్లెల్లో చీకటిపడితే చాలు ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీధుల్లో చీకటిగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఖాళీగా ఉన్న స్థలాల్లో యువకులు గుంపులుగా చేరి గంజాయిని సేవిస్తున్నట్లు సమాచారం..మత్తులో వారు ఏం చేస్తున్నారో తెలియకుండా పోయే ప్రమాదాలు లేకపోలేదు . మత్తు పదార్థాలు సేవించిన వారిని గుర్తించేందుకు ఏబాన్ అనే కొత్త పరికరం అందుబాటులోకి వచ్చింది. ఈ పరికరం సాయంతో.. అనుమానితుల మూత్రాన్ని పరీక్షించి వారు మత్తు పదార్థాలను వాడారో లేదో నిర్ధారిస్తారు. ఈ పరికరం ఇంకా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో రాలేదు..

**చర్యలు చేపట్టిన ఫలితం శూన్యం :**

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతునప్పటికీ ఫలితం శూన్యం అనే చెప్పవచ్చు.. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాకు కట్టడి చేయలేకపోవడం ఒక సవాలు అయితే..వాటిని సేవించే యువత కొత్త మార్గాలు అన్వేషిస్తూ మరి గంజాయి,మత్తు పదార్థాల సేవించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది..అసలు ఈ మత్తు పదార్థాలు జిల్లాకు ఎలా వస్తున్నాయి అని ఒక మార్గం తెలుసుకునే లోపు మరో మార్గంలో అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ యువత ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలు మత్తు పదార్థాలు చూపిస్తాయని డాక్టర్లు చెబుతున్నారు..జిల్లాలో అనేక సార్లు మత్తు పదార్థాల వాడకంతో జరిగే అనార్థలపై అవగాహన కల్పించినప్పటికి యువత తో మార్పు రావడం లేదని అధికారులు చెబుతున్నారు..జిల్లా వ్యాప్తంగా పెద్ద మోతాదులో గంజాయి పట్టుబడిన సంఘటనలు లేకపోలేదు.ఇతర రాష్ట్రల నుంచి జిల్లాకు గంజాయి దిగుమతి అవుతోనట్లు చర్చ కొనసాగుతోంది...అయితే వేరే రాష్ట్రాలకు కరీంనగర్ మీదుగా గంజాయి తరలిస్తున్న సమయంలో కూడా పోలీసులు వారిని పట్టుకొని కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి..అయినప్పటికీ మత్తు పదార్థాల అక్రమ రవాణా ఆగటం లేదు..ఏదో ఒక కొత్త పద్ధతిలో మత్తు పదార్థాలు కరీంనగర్ జిల్లాకు రవాణా అవుతున్నట్లు సమాచారం..ఎక్సైజ్, పోలీసు శాఖలు చేస్తున్న ఆకస్మిక దాడుల్లో గంజాయి,మత్తు పదార్థాలు రవాణా చేసేవారు పట్టుబడిన సంఘటనలు అనేకం ఉన్నాయి.పట్టుబడిన వారిపై సంబంధిత శాఖల అధికారులు కేసులు నమోదు చేస్తూ, చర్యలు చేపట్టినప్పటి వారి ప్రవర్తనలో కూడా మార్పు రావడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. .కానీ ఇంకా పూర్తి స్థాయిలో నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది..

## మావోయిస్టు అగ్రనేత దామోదర్ మృతి..?

మొదటి పేజి తరువాయి..

ఈక్రమంలో పూజరికాంకేర్ అటవీప్రాంతంలో మావోయిస్టుల డెన్ తారసపడటంతో ఇరివురి మధ్య పన్నెండు గంటలపాటు హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో పన్నెండు మంది మావోయిస్టులు మృతిచెందినట్లు బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్.పి దంతెవాడ డిఐజి కమలోచన్ కశ్యప్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. కాగా ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత రాష్ట్ర కమిటీ సభ్యుడు దామోదర్ దాదా ఆలియాస్ బడే చొక్కారావు మృతిచెందాడని ఆయనతో పాటు మరో ఐదుగురు హుంగి దేవే జోగా నరసింహారావు వీరమరణం పొందారని తెలిపారు. గ్రామాలపై మిసైల్ దాడులు చేస్తు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అనేక మందిని బంధీలుగా తీసుకెళ్ళి పోలీస్ స్టేషన్‌లో ఉంచుతున్నారని ఆరోపించారు. మావోయిస్టు అగ్రనేత దామోదర్ ఆలియాస్ బడే చొక్కారావు మృతిచెందనట్లు దక్షణ బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో లేఖ విడుదలకావడం కలకలం రేపుతుంది. పూజరికాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో 12 చనిపోయారని ఛత్తీస్‌గఢ్ పోలీసులు వెల్లడించిన మరుసటి రోజు గంగానది పేరుతో లేఖ విడుదలైంది. అందులో దామోదర్ తోపాటు మరో ఐదుగురు చనిపొయిట్లు వెల్లడించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दक्षिण बस्तर डिविजनल कमेटी

మృతిచెందితే ఇరవై నాలుగు గంటలు గడిచిన తెలంగాణా మావోయిస్టు పార్టీ ఎటువంటి ప్రకటన విడుదల చేయకపొవడం గమనార్హం. దామోదర్ భద్రతా వలయంలో తెలంగాణా కేడర్ చెందిన అనేక మంది సభ్యులు ఉండగా ఒక్క దామోదర్ పేరే రావడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మావోయిస్టు ప్రకటన విడుదల చేస్తే దామోదర్ మృతిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా దామోదర్ ఉద్యమ ప్రస్థానం 1998లో మొదలైంది.నాటి నుండి అనేక హోదాల్లో పనిచేసి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పార్టీ మిలటరీ చీఫ్‌గా ప్రస్తుతం పనిచేస్తున్నాడు. స్వస్థలం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి దామోదర్ అన్న కూతురు బడే నాగజ్యోతి ములుగు అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున పొటీ చేసి ప్రస్తుత మంత్రి సీతక్క చేతిలో ఓడిపొయారు.కాగా దామోదర్ కుటుంబ సభ్యలకు ఎటువంటి సమాచారం లేదని తెలిసింది. పార్టీ రాష్ట్ర కమిటీ స్పందిస్తే దామోదర్ మృతిపై స్పష్టత వస్తుంది.

## ఆటల్లో గెలుపోటములు సహజం

**ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తిని కలిగి ఉండాలి**

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,**

**ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్....**

**వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్**



వేములవాడ రూరల్ ప్రభాత వార్త

ఆటల్లో గెలుపోటములు సహజం, ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తిని కలిగి ఉండాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని , క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శరీరక దృఢత్వం లభిస్తుంద న్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని , యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రిడలపట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.. సీఎం కప్ ద్వారా క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు.. కబడ్డి,వాలీబాల్ స్టేట్ మీట్ కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ప్రతిభా ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం తరుపున ప్రోత్సాహకం అందించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు..

## రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త**

నిత్యం జరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలపై ముగ్ధుంపురంలోని స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు అతివేగం మద్యం సేవించడం వల్లనే జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలకు గురై విలువైన జీవితాన్ని కోల్పోవద్దన్నారు. ప్రమాదంలో ఒక్కరు కాకుండా వారి కుటుంబాలన్నా చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. తమవంతు బాధ్యతగా విద్యార్థులకు యువకులు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించేందుకు సహకరించాలన్నారు. ముఖ్యంగా పాదాచారులు రోడ్డు దాటేటప్పుడు వాహనదారులు హెల్మెట్ ధరించడం అతివేగం ఫోన్‌మాట్లాడుతూ డ్రైవంగ్ చేయడం వంటి అనేక అంశాలపైన వారికి వివరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ ఫలాలు

రాష్ట్రంలో పథకాలపై ఎవరూ అధైర్య పడవద్దు

ఈ పథకాలు విడతల వారీగా కొనసాగుతాయి

ఇది నిరంతర ప్రక్రియ కార్యక్రమం

ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దు

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధుసూదన్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యం కాని భూములను జాబితా నుంచి తొలగించాలి..

**మండల అధికారులకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం**

*చందుర్తి జనవరి 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు, శనివారం చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులను గుర్తించి వారికి ఆయా పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ ప్రదీప్, నయాబ్ తాసిల్దార్ శీలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర 4వ సభలను జయప్రదం చేయండి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**




బోయినిపల్లి మండల కేంద్రంలో కష్టజీవుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25, 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగనున్నాయని కావున 25న సంగారెడ్డిలో జరుగు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, కష్టజీవులు, పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి రాష్ట్ర సిపిఎం మహాసభలను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ మండల నాయకులు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్ మాట్లాడుతూ.... గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి భవిష్యత్తులో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు ఈ సభ వేదిక అవుతుందని, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలో రైతులు, మహిళా కార్మికులు, విద్యార్థి యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు వేదిక అవుతుందని అన్నారు. ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి రాఘవులు, అలాగే రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, అగ్ర నాయకులు పాల్గొనడం జరుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, కార్మికులు రాజనర్సు, కడుదుల రవి, గూడ లచ్చిరెడ్డి, అలువల అంజయ్య, అల్వాల నాంపల్లి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**విద్యార్థులను అభినందించిన సివిల్ జడ్జి దుర్గం గణేష్**

**ఓదెల ప్రభాతవార్త:**

చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు లీగల్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం ఓదెల మండలం లోని కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు లో జూనియర్ సివిల్ జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టలపై పూర్తిగా అవగాహనా పెంచుకోవాలని నేర రహిత సమాజం కోసం కృషి చేస్తూ, సెల్ ఫోన్ కి గంజాయికి , గుట్కాకి , సిగరెట్లకి, మద్యంకు బానిసలు కాకుండా దూరంగా ఉంటూ,మంచి ఉన్నత విలువల గల విద్యార్థులు గా తయారై దేశం అభివృద్ధి లో పాలుపంచుకోవాలని వారన్నారు అనంతరం గతంలో నిర్వహించిన క్రీడలలో విద్యార్థులు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో ఆడి వారు నైపుణ్యత ప్రదర్శించి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు పథకాలు ప్రశంస పత్రాలు అందజేసి వారిని మరోసారి అభినందించినారు విద్యార్థులు తల్లిదండ్రులకు అలాగే సమాజంలో మంచి గుర్తింపు పొందాలని వారన్నారు ఈ కార్యక్రమం



లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శంకరయ్య మండల విద్య అధికారి వై రమేష్, సుల్తానాబాద్ బార్ అధ్యక్షులు పడాల శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి రమేష్, ఏజిపి. ఆంజనేయులు న్యాయవాదులు భూమయ్య, శివకృష్ణ,నర్సయ్య,రాజు,తిరుపతి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమం కు పోత్కపల్లి ఏఎస్ఐ వీరాస్వామి పర్యవేక్షణ చేశారు

# ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు సేవించి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన బండ రామకృష్ణ (32) అనే పెయింట్ ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు సేవించి ఈ నెల 9న ఆత్మహత్యకు యత్నించగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతురాలి తల్లి బండ లక్ష్మి ముత్తారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బండ లక్ష్మి చిన్న కుమారుడైన రామకృష్ణ పెయింటర్‌గా కొనసాగుతున్నాడని, పెయింటర్‌గా పని చేస్తే వచ్చే డబ్బులు సరిపోక కుటుంబ పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ తాను చచ్చిపోతానని పదేపదే మనస్థాపంతో చెబుతుండే వాడని, ఈ క్రమంలో చెబుతుండేవాడని, ఈ నెల 9న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడని, దీంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా, పరిస్థితి విషమించి మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. కాగా మృతునికి భార్య, కొడుకు, కూతురున్నారు.

# మనస్తాపంతో యువతి ఆత్మహత్య

**ప్ర్యభాతవార్త కొనరావుపేట :**



జనవరి18కోనరావుపేట మండలం గోవిందరావుపేట గ్రామంలోని దోస బండ తండా కి చెందిన యువతి బానోత్ గంగోత్రి (23) శనివారం ఇంట్లో దులానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గోవింద రవుపేట గ్రామానికి చెందిన బానోత్ లక్ష్మణ్ కూతురు బానోత్ గంగోత్రి గత రెండు సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతు మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరులేని సమయంలో దూలనికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.ఇంట్లో అరుపులు విని చూడగా ఇంట్లో దూలనికి ఉరివేసుకొని ఉండగా తల్లి తండ్రులు ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు.మృతదేహాన్నీ పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రి తరలించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**




హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 21న జరుగనున్న సిపిఐఎంఎల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ తెలిపారు. గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ప్రపంచ విప్లవ ఉద్యమ చరిత్రలను, లెనిన్ రచనలు అధ్యయనం చేయాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను, దేశంలో వస్తున్న ఫాసింజం ప్రమాదాన్ని అధ్యయనం చేసి ప్రజలను విప్లవ ఉద్యమానికి సన్నద్ధులు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు తోకల రమేష్, శంకర్, గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేష్, గూడూరు వైకుంఠం, మార్త రామన్న, గొల్లపల్లి చంద్రన్న, కోడిపుంజుల లక్ష్మి, రాయమల్లు, తిగుట్ల రాములు, తూల శంకర్ తదితరులున్నారు.

# జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు మద్ది అన్వేష్ ఎంపిక

**గోదావరిఖని, ఫ్రభాతవార్త.**



కేరళ తిరువనంతపురంలో ఈ నెల 21 నుంచి 25 వరకు ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స కంట్రోల్ బోర్డు జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు రామగుండం ఎన్‌పిడిసిఎల్ ఉద్యోగి మద్ది అన్వేష్ ఎంపికయ్యాడు. ఈ నెల 9 నుంచి 11 వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ టీం తరుపున పాల్గొని విజయం సాధించాడు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి తెలంగాణ నుంచి ఎంపికైన 18 మంది టీం సభ్యుల్లో మద్ది అన్వేష్ ఒకరు. గతంలో అన్వేష్ స్కూల్ గేమ్స్ ఫుట్ బాల్ పోటీల్లో ఒకసారి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల అన్వేష్‌ను కోచ్‌లు మునీర్ అలీ, అప్పల నాయకుడు, జెఎఓ రాజ్‌కుమార్, ఎడి ఈఎల్‌పి రాజు, బేగంపేట సెక్షన్ ఎఈ మహేందర్ రెడ్డి, స్థానికులు అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్ల అరెస్టు

**భీమారం, ప్రభాతవార్త:**

మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నటువంటి ఆరుగురు వ్యక్తులను ఎస్ఐ శ్యామ్ రాజ్ పట్టుకున్నాను. ఈ పేకాట ఆడుతున్న గంగాధర్, రాజేందర్,అర్జున్, తిరుపతి రెడ్డి, రాజ్ కుమార్ , శ్రీధర్ లను పట్టుకొని వారి వద్ద నుండి 13820 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయనైనది. భీమారం, మేడిపల్లి మండలాలలో ఎవరైనా వ్యక్తులు పేకాట ఆడిన మరియు చట్ట వ్యతిరేక పనులు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ఎండపల్లి,ప్రభాతవార్త:**



కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం ఎండపల్లి మండల కేంద్రంలో చోటుచే సుకుంది. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన మానుపాటి రమేష్ (38) కు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన పద్మతో వివాహం జరిగింది.వీరికి 2017 నుండి భార్యాభర్తల మధ్య తరచూ వివాదాలు రాగా గతంలోనే కేసు నమోదు అయింది. అప్పటినుండి మృతుడు రమేష్ తన భార్య, పిల్లలతో కలిసి వెదురుగట్టలోనే నివాసం ఉంటున్నాడు. గత మూడు నెలల నుండి తన సొంత గ్రామం ఎండపల్లికి వచ్చి తన తల్లితో అక్కడ కలిసి ఉండడం ఇష్టం లేదని మదనపడేవాడని తెలిపారు. శనివారం ఉదయం తన ఇంటి సమీపంలో రబ్బర్ తాడు తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తన తల్లి మాను పాటి లచ్చవ్వ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**భీమారం, ప్రభాతవార్త:**

మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నటువంటి ఆరుగురు వ్యక్తులను ఎస్ఐ శ్యామ్ రాజ్ పట్టుకున్నాను. ఈ పేకాట ఆడుతున్న గంగాధర్, రాజేందర్ ,అర్జున్, తిరుపతి రెడ్డి, రాజ్ కుమార్ , శ్రీధర్‌లను పట్టుకొని వారి వద్ద నుండి 13,820 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయనైనది. భీమారం, మేడిపల్లి మండలాలలో ఎవరైనా వ్యక్తులు పేకాట ఆడిన మరియు చట్ట వ్యతిరేక పనులు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జైలు, జరిమానా

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 75 మందిని శనివారం వేములవాడ కోర్టు జ్యూడిషయల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ తెలిపారు. ఇందులో ఏడుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష, 2500 రూపాయల జరిమానా, నలుగురికి 2 రోజుల జైలు శిక్ష, 2500 రూపాయల జరిమానా, ఐదుగురికి ఒక రోజు జైలు శిక్ష, 2500 రూపాయల జరిమానా, ఆరుగురికి 2500 రూపాయల జరిమానా, 41 మంది వ్యక్తులకు 1500 రూపాయల జరిమానా, 12 మందికి 2500 రూపాయల జరిమానా విధించినట్లు ఆయన వివరించారు. మరోసారి మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సిపిఎం మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను పార్టీ ఎన్‌టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మేడిపల్లి చౌరస్తాలో శనివారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి మాట్లాడుతూ ఈ మహాసభల విజయవంతానికి ఈ ప్రాంత ప్రజలు ఆర్థిక, హార్ధికక సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఎం పార్టీ మహాసభలకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, పార్టీ నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవ రెడ్డి, తోట రవీందర్, పురుషోత్తం, నాగభూషణం, లక్ష్మయ్య, మల్లయ్య, రాజేందర్, నారాయణ తదితరులున్నారు.

# వ్యవసాయ యోగ్యం కాని భూములను జాబితా నుంచి తొలగించాలి

## మండల అధికారులకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం

చందుర్తి జనవరి 18 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు, శనివారం చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులను గుర్తించి వారికి ఆయా పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ ప్రదీప్, నయాబ్ తాసిల్దార్ శీలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెమెరా క్లబ్ సభ్యులకు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం లో వివిధ పదవులు పొందిన కోరుట్ల ఫోటోగ్రాఫర్లను శనివారం కోరుట్ల కెమెరా క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కోరుట్ల యూనియన్ కు చెందిన జిల్లా ఉపాధ్యక్షులుగా కొక్కుల మురళి, జిల్లా కోశాధికారిగా అంగరి వంశీ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కటుకం శివ, బోడికే సతీష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు అలువాల శంకర్, చలిగంటి వినోద్, నల్ల శివ, దొంతుల రాము, బండ్ల సురేష్, భారతాల నరేందర్, పుర్రె రాజేందర్, బింగి శేఖర్, నల్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీలో మాస్ట్రో కళాశాల విద్యార్థిని

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :



సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో పట్టణం లోని మాస్ట్రో బాలికల జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సర విద్యార్థిని మదీహ మహావీన్ ఇంగ్లీష్ మీడియం విభాగం లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినదని కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్య తో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు విజయాలు సాధించేలా కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థినిని ఉపన్యాసక బృందం అభినందించారు.

## విద్యార్థులు లేక మూతబడిన ప్రభుత్వ పాఠశాల

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో బొల్లోనిపల్లి గ్రామం (గాగిరెడ్డిపల్లి) లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత రెండు సంవత్సరాల నుండి విద్యార్థులు లేకపోవడంతో విద్యాశాఖ మూసివేసింది. దీంతో పాఠశాల నిరుపయోగంగా, పిచ్చి చెట్లు పెరిగి పాడుబడిన విధంగా మారింది. పెండింగ్ ఉండటంతో పశువులను సైతం కట్టి వేసి ఉన్న దృశ్యం శుక్రవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇలా మూత బడిని, మూసివేయబడిన పాఠశాల భవనాలు సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉండాల్సిందేనా ? ప్రత్యామ్నాయ మార్గాలు, తిరిగి ఉపయోగంలోకి తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తే బాగుటుందని సమీప గ్రామాల ప్రజలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## సి.ఎన్.సి.ఓ.ఎ. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:




రామగుండం3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు రామగుండం3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్ జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప సాంప్రదాయమని, దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి, సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు. ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను, తోటి మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం వేడుకలలో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన ఏడుకొండల వెంకన్న నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. బొమ్మల కొలువులో భాగంగా గోదా కల్యాణం ఘట్టం, ఆదివరాహ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, వినాయకుడు, కృష్ణుడు, తదితర దేవీ దేవతల విగ్రహాలు మరియు ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి. . అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1,2 ఏరియాల సేవా అధ్యక్షురాల్లు అనిత లలిత్ కుమార్, వనజా వెంకటయ్య, లలితా గుప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్.గీతారాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత, కోమలి లతో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ కి నివాళి అర్పించిన మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నందమూరి తారక రామా రావు వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రివర్యులు జి.రాజేశం గౌడ్ తో పాటు మాజీ శాసనమండలి సభ్యులు . సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లో ని ఎన్.టి.ఆర్ ఘాట్ వద్ద ఆయనకు ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" గారు ఎన్.టి.ఆర్ నన్ను అత్యంత చిన్న వయసులో టిడిపి జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు ఇవ్వడంతో పాటు , నన్ను మంత్రి బాధ్యతలు కూడా అప్ప చెప్పడం జరిగింది అని మాజీ మంత్రివర్యులు గుర్తుచేయడం జరిగింది.

కోరుట్ల వార్త



## సుకన్య సమృద్ధి, పోస్ట్ ఆఫీస్ సేవలపై అవగాహన

భీమారం, ప్రభాతవార్త:



భీమరం మండల కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో శనివారం రోజున పోస్ట్ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా సుక న్య సమృద్ధి మరియు తపాల బీమా ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు, పోస్ట్ ఆఫీస్ అందించే సేవల గురించి వివరించారు. పోస్ట్ ఆఫీస్ లో లభించే సేవలతో పాటు రైతులు తమ డబ్బులను పొదుపు చేసుకోవడానికి సేవింగ్ అకౌంట్స్ డిపాజిట్ అకౌంట్స్ ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించగలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ మెయిల్ ఓవర్ రాచమల్లి శ్రీకాంత్, బ్రాంచ్ పోస్ట్ మాస్టార్ వేణు మాధువ శర్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చెందుకుపల్లి రాజేశ్ బాబు హైకోర్టు న్యాయవాది ఆద్వర్యంలో నడుపుతున్న శ్రీ వల్లభ చారిటయిల్ ట్రస్టు చే రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా శ్రీవలభ చారిటబుల్ ట్రస్టు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భోగ రవి కుమార్ హస్పిటల్ డాక్టర్ తో కలిపి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ మేరకు శ్రీ వల్లభ చాంటబుల్ ట్రస్టు జిల్లా ప్రముఖులు ముక్క దాము, సంపేట మల్లయ్య, తుమ్మనపల్లి మహేష్ ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానంగా సద్భావనలతో కలిసి సమ ధర్మాలను పాటిస్తూ విశ్వ సనాతన ధర్మాన్ని పాటించేలా ప్రజలను చైతన్య పరచడం, అవసరమైన వారికీ తగురీతిలో చేదోడు కల్పించి ప్రభుత్వ సదుపాయాల గురించి తెలియజేస్తున్నామన్నారు. అన్నార్తులకు వీలైనంత వరకు ఆహారం అందించడం, చదువుపై అవగాహన కల్పించి, సంచార జాతుల పిల్లలో విద్యావ్యాప్త చేయడం. గోపూజను, గోసంపదను ప్రోత్సహించడం. ప్రతి ఊరిలో గోశాలను ఏర్పాటుకు కృషి చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేయడానికి శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక చైర్మెన్ చెఱకు పల్ల రమేష్ బాబు అధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో కోరుట్ల ప్రతినిధులు అదువాల ప్రభాకర్ , అడువాల స్వరుప, అడ్డగట్ల వెంకటేశం, చిదురాల రాము. గోడకె రాధా కిషన్, రాజారపు వెంకలు, క్రీష్ణయ్యా, అల్లె రవిందర్, ఉందా నాగేందర్ తదితరులు పాలన్నారు.

## 21 నుండి 23 వరకు గ్రామ సభలు

ప్రభాతవార్త ఎలిగేడు:

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాలైన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలకు గ్రామాల వారీగా 21 నుండి 23 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు 21న లోకపేట 23న ముప్పిరి తోట 22న ధూళికట్ట 22న నర్సాపూర్లో 23న ఎలిగేడులో 21న లాల పల్లెలో 21న నారాయణ పల్లెలో 22న రాముల పల్లెలో 22న రాకలదేవు పల్లెలో 23న సుల్తాన్పూర్ లో 21న బురహాన్ మియాపేటలో 22న శివపల్లెలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు


# ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమానికి ప్రభుత్వం అండ

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా పోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ ప్రధాన కార్యదర్శి సిరి రవి , కోశాధికారి మాధవరెడ్డి ,కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజ్ ,రాష్ట్ర సలహాదారులు కేదార్ రెడ్డి జగిత్యాల జిల్లా రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైనా జగిత్యాల ఎమ్మెల్యే డా!!సంజయ్ కుమార్ , ..మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ముందుగా రాష్ట్రంలో చనిపోయిన ఫోటోగ్రాఫర్ల ఆత్మకు శాంతి చేకూరాలని అతిథులు సభ్యులందరూ వారికి శ్రద్ధాంజలి అర్పించి అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు జగిత్యాల పట్టణానికి చెందిన తుర్పాటి శంకర్ ఇటీవల మరణించగా ఫోటోగ్రఫి కుటుంబ భరోసా పథకం లో భాగంగా రాష్ట్ర అసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 1 లక్ష 60 వెల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ సార్ మాట్లాడుతూ కార్పొరేట్ యువతరం ఫోటోగ్రాఫర్లను తట్టుకోవాలంటే ఫోటోగ్రాఫర్లు అందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని సోషల్ మీడి యాలో చెరుకుగా ఉండాలని తద్వారా తమ యొక్క వ్యాపారాన్ని సోషల్ మీడియా ద్వారా వినియోగదారులకు చేరువ కావాలని సూచించారు,అలాగే జగిత్యాల జిల్లా భవనం కోసం స్థలం కేటాయించాలని,ప్రభుత్వం నుంచి సబ్సిడీ రుణాలను అందించాలని, ఫోటోగ్రఫీ వస్తువులపైన విడిస్తున్న 18 జీఎస్టీ నుంచి మినహాయించాలని ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎంఎల్ఏ గారిని కోరడం జరిగినది. అనంతరం గౌరవ ఎంఎల్ఏ సంజయ్ కుమార్ సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేయిన్ చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించి ఘనంగా సత్కరించడం జరిగినది. మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కాలంలో ఫోటోగ్రాఫర్ అనే వారు లేకపోతే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదని వారు తెలియజేశారు మరియు 1010 రూపాయల సహాయంతో కొనసాగుతున్న కుటుంబ భరోసా పథకం గొప్పతనం గురించి కొనియాడడం జరిగినది. అనంతం ఎంఎల్ఏ మాట్లాడుతూ కుటుంబ భరోసా చెక్కు చనిపోయిన ఫోటోగ్రాఫర్ కుటుంబ సభ్యులకు నా చేతుల మీదుగా ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని వారు సంతోషం వ్యక్తపరిచారు. అత్యవసర పరిస్థితులలో తన హాస్పిటల్ కి చికిత్స కోసం వచ్చిన ఫోటోగ్రాఫర్స్ కి రాయితీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి ని, రాష్ట్ర కోశాధికారి మాధవ రెడ్డి ని రాష్ట్ర ముఖ్య సలహాదారు కేదార్ రెడ్డి ని, రాష్ట్ర కుటుంబ భరోసా ఇంఛార్జి నాగరాజు ని. వరంగల్ మరియు కరీంనగర్ కుటుంబ బరోసా ఇంఛార్జి సూరిబాబు ని స్థానిక జిల్లా నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి రాకేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్, కోశాధికారి అంగరీ వంశీ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# జగిత్యాల వార్త

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

రాయికల్ ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి ఉన్నంతవరకు తరతరాలుగా గుర్తిండిపోయే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జగిత్యాల నియోజకవర్గం హడ్ హాక్ కమిటీ సభ్యులు సోమనారాయణ రెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల తెలుగుదేశం పార్టీ జెండా వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బ్రతకడానికి రాజకీయాల్లోకి రావద్దు బ్రతుకులను మార్చడానికి రాజకీయాల్లోకి రండి"ఎందుకంటే రాజకీయం ఉద్యోగం కాదు ఒక సామాజిక బాధ్యత అని నినదించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.మరణం లేని మహానేత యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర గణేష్,నామని లక్ష్మీ నర్సయ్య,ఎండి సాహెబ్ హుస్సేన్,కల్లెడ రాజరెడ్డి, నాయిని రాజేందర్ గౌడ్, వడ్లకొండ నరేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసలు సిసలైన రైతు నాయకుడు జీవన్ రెడ్డి

### .సీనియర్ కాంగ్రెస్ నాయకులు జోగిరెడ్డి, మల్లరెడ్డి

ప్రభాత వార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోనీ గ్రామాల లోనీ గోదావరిలో,చెరువులలో నీరు లేక బావులలో నీటి ఎద్దడి తొ పంటలు ఎలా సాగు చేయాలో లో తెలియక ఇబ్బంది పడుతున్న రైతులు దుస్థితిని చూసి మండల కాంగ్రెస్ శ్రేణులు రైతులు అంతా కలిసి తమ కష్టాన్ని నీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జననాయకుడు పేద ప్రజల ఆశాజ్యోతి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని రైతులు కోరగా బీర్పూర్ మండల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్య వివరించగా తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తో కలిసి రోల్ల వాగు, కోల్వాయి లిఫ్ట్ లను రైతులతో కలిసి సందర్శించి పరిస్థితిని అంచనా వేసి గోదావరి పరివాహక ప్రాంత రైతుల కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి వివరించదంతో నే 1టిఎంసీ నీటినీ విడుదల చేశారని నీటి విడుదలకు రైతుల కోసం అహర్నిషాలు కృషి చేసిన అసలు సిసలైన రైతుల నాయకుడు జీవన్ రెడ్డి అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ రైతు జోగి రెడ్డి కొనియాడారు. జీవన్ రెడ్డి కృషి వల్లనే ఇంత తొందరగా గోదావరికి నీటిని విడుదల చేశారనిఅదేవిధంగా తాళ్ళ దర్మరం గ్రామానికీ ఇంతవరకు లిఫ్ట్ ఎర్పాటు చేయలేదని, అరగొండల ప్రాజెక్టుకు గైడ్ వాల్ లేకపోవడం వలన రోలవగు నీళ్లు అరగొండలకు రావట్లేదు అందువల్ల చాలా భూములు తాళ్ళ ధర్మారం గ్రామంలో బిటువరు తూన్నయని ఎమ్మెల్సి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలో ఎర్పాటు చేసేలా చుస్తని హామీ ఇచ్చినట్టు తెలిపారు.తమకు హామీ ఇవ్వడం తో పాటూ నీటి విడుదలకు కృషి చేసినటువంటి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి బీర్పూర్ మండల రైతుల తరపున తాళ్ళ ధర్మారం గ్రామ రైతుల తరఫున ధన్యవాదములు తెలుపుతున్నట్టు తెలియజేశారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేసిన సేవలను వివరిస్తూ ఒక ఆదర్శ ప్రాయంగా నిలుస్తుంది అని కొనియాడారు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తెలుగు వారికి చిరస్మరణీయుడు నీరు పేదలకు ప్రాత:స్మరణీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు.... సినీ రాజకీయ రంగాలలో విశ్వవిఖ్యాతుడు కీ.శే. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయ చరితునికి నివాళి అర్పిస్తోంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ వసంత

ప్రభాత వార్త సారంగాపూర్ :



మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన కాటిపల్లి రాజేశ్వర్ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించారు . వారితో పాటు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఉన్నారు వారి తో సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు మాజీ పాక్స్ చైర్మన్ సాగిసత్యం రావు నాయకులు లక్ష్మారెడ్డి మహిపాల్ రెడ్డి జగన్ రామ్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి గంగాధర్ ప్రసాద్ తిరుపతి రాజు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ అండ్ బి ఎస్ సి కిషన్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో శనివారంరోడ్లు భవనాల శాఖ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ కిషన్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన నూతనంగా నియమితులైన రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రోడ్డు భవనల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా నూతనంగా నియమితులైన కిషన్ రావు జగిత్యాల ఎమ్మెల్యే ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ తరపున టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డెంగ్యూ మరియు మలేరియా సీజన్లలో లాబ్ టెక్నీషియన్ల పాత్ర మరువలేనిది అని అన్నారు. ఇదే విధంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సలీం, ఏ ఎం ఓ సత్యనారాయణ ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రీధర్ ,రాజేశం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాములు, సునంద్ రావ్,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన అడ్వకేట్ జనరల్ సుధర్షన్ రెడ్డి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలం లో నీ రేచపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి ఇటీవల మృతి చెందినారు మృతి చెందిన విషయం తెల్సుకున్న , అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి,మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. శనివారం పరామర్శించారు. వారీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళలు అర్పించారు. ఆయన తో పాటు నాయకులు కొండ్ర రామచంద్రా రెడ్డి, మనోహర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,తిరుపతి రెడ్డి, , ప్రసాద్, రాజన్న,బేర మహేష్ సతీష్ , మల్లన్న, జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రాజేష్, కాంగ్రెస్ మండలం యూత్ అధ్యక్షులు హరిష్, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు స్వామి రెడ్డి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్మిక సంక్షేమ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

## సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి. నాగేశ్వరరావు

మెట్పల్లి,ప్రభాతవార్త:

వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు కార్మిక సంక్షేమ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని మెటుపల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు అన్నారు.పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు మండల లీగల్ సేల్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో కార్మికుల కొరకు అనేకరకాల సంక్షేమ చట్టాలు రూపొందించడం జరిగిందని, భవన నిర్మాణ ,ఆటో వివిధ రంగాలకు చెందిన కార్మికులు సంక్షేమ చట్టాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. కార్మికులు ఇన్సూ రెన్స్ ఉపయోగించుకొని డ్రైవింగ్ లైసెన్సు లు కలిగివుండాలని తెలిపారు. కార్మికులు మద్యానికి బానిసలు కావద్దని, పిల్లలను ఉన్నతంగా చదివించి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని, కార్మికులకు కోర్టు పరంగా ఏవైనా అవసరాలు ఉంటే నేరుగా సంప్రదించాలని ఉచితంగా న్యాయ సేవలు అందజేస్తామని తెలిపారు. డి.ఎస్.పి రాములు మాట్లాడుతూ.. కార్మికులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, చట్టాలను గౌరవించాలని సూచించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్ సీనియర్ సివిల్



కోర్టు జడ్జి నాగేశ్వరరావు ను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐ నిరంజన్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్, ఎస్ ఐ లు కిరణ్ కుమార్, రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణు న్యాయవాదులు వెంకట నర్సయ్య, వెంకటస్వామి ,మన్నె గంగాధర్, జెడి సుధాకర్, స్రవంతి ,శంకర్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై న విద్యార్థిని శనివారం సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్. ఈ నెల 7 వ తేదీ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మెట్ పల్లి విద్యార్థిని గట్టాడి దత్తాత్రి కుమార్తె వర్షిత ను అభినందించిన మెట్టుపల్లి కాంగ్రెస్ నాయకులు.అలాగే వర్షిత ఈనెల 21 తేదీన పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం మరియు తాను ప్రదర్శించబోయే ప్రాజెక్ట్ అంశం సహజ వ్యవసాయ పద్ధతులలో భాగంగా మల్టీపర్పస్ క్రాఫ్ట్ ప్రొటెక్టర్ ప్రాజెక్టు విజయం సాధించాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మనపల్లి రాంప్రసాద్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్సుల విజయ్ పటేల్, నాయకులు జాజుల రాజగోపాల్ ,కొమిరెడ్డి శేషు ,ప్రధానోపాధ్యాయురాలు కె.కనకతార ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## రత్నాపూర్ వాసికి అర్థశాస్త్రంలో డాక్టరేట్

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని రత్నాపూర్ గ్రామానికీ చెందిన బాస మధు కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అర్థశాస్త్ర విభాగంలో భాగంగా తెలంగాణలో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ద్వారా ఆర్థిక సమ్మిళితం అధ్యయనం అన్న అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) అవార్డు లభించింది. 2017 సంవత్సరంలో నిర్వహించిన పీహెచ్.డీ ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించి, ఆ తరువాత వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నేపథ్యంలో గురువుల ప్రోత్సాహంతో పీ హెచ్.డి పూర్తి చేశానని, అందుకు ప్రతిఫలంగా ఈ అవార్డు లభించిందని డాక్టర్ మధు శనివారం తెలిపారు.ప్రస్తుతం మెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండల సహాయ గణాంక అధికారి( ఏ ఎస్ ఓ) గా విధులు నిర్వర్తిస్తున్నానని,ఇంటర్మీడియెట్ తర్వాత చదువు కొనసాగలేని పరిస్థితిని ఎదుర్కొని, అవార్డును సాధించడం వల్ల డ్రాపౌట్ టు డాక్టరేట్ విత్ గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు,భార్య,గురువులు, స్నేహితులు తదితరులు ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే జీవితంలో విజయాలను సాదించానని అన్నారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి అటవీశాఖ రేంజ్ పరిధిలో అటవీ భూములను ఆక్రమిస్తే ఎంతటివారైనా సరే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ హెచ్చరించారు.మండలం లోని ఆత్మకూర్, ఆత్మనగర్ రంగరావుపేట అటవీ ప్రాంతంలో అటవీ భూముల ఆక్రమణ విషయమై ఆయా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. కాగా పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామస్తులు అటవీ భూముల హద్దులను గుర్తించి,భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని శనివారం అధికారులను కలిసి కోరారు.ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. అటవీశాఖ భూముల హద్దుల నిర్ణయానికి ఉన్నతాధికారులకు తెలిపామని, డి జి పి ఎస్ పరికరం ద్వారా టెక్నికల్ సిబ్బంది తొందరలోనే అటవీ ప్రాంతంలో సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాగా.. గతంలో అటవీశాఖ భూములను ఆక్రమించిన వారిపై అప్పటి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి తూ తూ మంత్రంగా కేసులు నమోదు చేసి..ఛార్జి షీట్ లు మాత్రం వేయకుండా ఉండటం వెనుక మతలబు ఏంటో అని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.ఈ విషయమై ప్రస్తుత డిప్యూటీ రేంజ్ అధికారిని ప్రభాతవార్త వివరణ కోరగా..కేసులు నమోదయ్యాయి, కానీ ఇంకా ఛార్జి షీట్ లు వేయలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి షౌకత్ అలీ, చైతన్య శ్రీ, తదితరులు ఉన్నారు.

## రేషన్ కార్డుల సర్వేలో పొరపాట్లు లేకుండా చేయాలి

**- అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రజాపాలన, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా నూతన రేషన్ కార్డులకు ఎంపికైన వారి సర్వే విధానంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత అన్నారు.మెట్పల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన రేషన్ కార్డుల సర్వేను ఆరపేట 5 వ వార్డులో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను సర్వే విధానం గూర్చి అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ టి మోహన్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్ ఐ అక్షయ్ , తదితరులు పాల్గొన్నారు.

## నేత్రాలను దానం చేసిన నేత్రదాత కొత్తిరెడ్డి రాజేశ్వరమ్మ

ఓదెల ప్రభాతవార్త:

కీ.శే.కొత్తిరెడ్డి రాజేశ్వరమ్మ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపులు ప్రసాదించిన కుటుంబ సభ్యులు ఓదెల మండలంలోని కొమిర గ్రామ స్తులైన కొత్తిరెడ్డి మల్లారెడ్డి భార్య.రాజేశ్వరమ్మ మరణించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించిన.సూత్రాల రవి.అందుకు వారు అంగీకరించడంతో ఎల్విపీ టెక్నీషియన్ సతీష్. సహకారంతో కార్నియాలు సేకరించి హైద రాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి న. కొత్తిరెడ్డి. రాజేశ్వరమ్మ కుమారుడు.కోడలు రాజిరెడ్డి స్వరూప కూతుర్లు సరోజన విజయ అల్లుండ్లు శ్రీనివాస్ రెడ్డి రత్నాకర్ రెడ్డి. లకు అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గోలి లింగారెడ్డి లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, సానా రామకృష్ణా రెడ్డి,నూక రమేష్, పృథ్వీరాజ్,క్యాతం మల్లేశం, మెరుగు సారంగం. వెంకటేశ్వర్లు క్యాతం.నవీన్ వినోద్ ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విద్యుత్ శాఖ డీఈ గంగారాం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

విద్యుత్ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పెంబట్ల కోనాపూర్ 220/132కెవి సబ్ స్టేషన్ లో చేపడుతున్న లైన్ఇన్, లైన్ఔట్ టవర్ల నిర్మాణ పనుల ముగింపులో బాగంగా మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఆదివారం త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని మెట్ పల్లి డీఈ గంగారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా 132/33కెవి సబ్ స్టేషన్ గోదూరు, కోరుట్ల, కథలాపూర్ పరిధిలో ఉన్న ఏడు గ్రామీణ మండలాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సింగిల్ ఫేజ్ సరఫరా మాత్రమే కొనసాగించ బడునని, రెండు మున్సిపాలిటీ లలో యధావిధంగా త్రీ ఫేజ్ విద్యుత్ ఉంటుందని తెలిపారు. రైతుల వరినాట్ల దృష్ట్యా శనివారం రాత్రి త్రీ ఫేజ్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని, నీరు పొలాల్లో సమృద్ధిగా ఉంచుకోవాల్సిందిగా ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున రైతులు, వినియోగదారులు సహకరించ గలరని పేర్కొన్నారు.

## లే అవుట్ లేని స్థలాలను కొనుగోలు చెయవద్దు

కమిషనర్ మోహన్

మెట్‌పల్లి టౌన్ ,ప్రభాతవార్త :



మున్సిపల్ పరిధిలో లే అవుట్ లేకుండా అమ్ముతున్న స్థలాలను కొనుగోలు చేయవద్దని,అలాగే నూతన భవన నిర్మాణాలు నిబంధనల ప్రకారం నిర్మించకుంటే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ అన్నారు. కమిషనర్ ఆదేశాలతో శనివారం పట్టణంలోని ఒకటో వార్డ్, నాలుగో వార్డ్ లో లేఅవుట్ పర్మిషన్ లేకుండా హద్దురాళ్ళను పాతి నందున హద్దురాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అలాగే 20వ వార్డులో ఇంటి నిర్మాణాన్ని సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేస్తుండగా రోడ్డుపై వచ్చిన పిల్లర్ ను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిఒ రాజేంద్రప్రసాద్ ,ఎలుమూల శివకృష్ణ, లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుని అరెస్టు చేయాలి

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎస్సీ వర్గీకరణ కోరే వారిని రాష్ట్రం నుండి బహిష్కరించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని అరెస్టు చేయాలని ఎలిగేడు ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు గోదావరిఖని ప్రెస్మీట్లో ఎస్సీ వర్గీకరణ పై అసత్య ఆరోపణలు చేస్తూ మాట్లాడిన తీరు మాదిగల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అతన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాసంపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కవ్వం పెల్లి సంపత్ ఉపాధ్యక్షుడు జల్లి రమేష్ లతోపాటు కవ్వం పెల్లి లక్ష్మీ దుర్గయ్య కవ్వంపల్లి బాపయ్య కవ్వంపల్లి శంకర్లు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

**- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-ఖాకీ కిడ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతోపాటు సైబర్ నేరాలపై, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాకి కిడ్స్ కార్యక్రమాన్ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యంమని అన్నారు. పోలీసు శాఖ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మోసలతో ప్రజలను మోసాగిస్తున్నారని, అట్టి మోసాల బారిన పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్ లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సైబర్ నేరాలు జరుగు విధా నం,ట్రాఫిక్ నియమలపై శిక్షణ ఇచ్చి జిల్లా లోన్ని కళాశాల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు ఇంటర్నెట్ దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలు,సైబర్ మోసాల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. వీడియో కాల్స్ కు వీలైనంత దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఖాకి కిడ్స్ కార్యక్రమన్ని తల్లిదండ్రులకి,కుటుంబ సభ్యులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు మంచిని స్వికరించి చెడుకు దూరంగా ఉండాలని, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తీసుకుని భవిష్యత్ లో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు. సంకల్పం మనోబలం ఉంటే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చాని అన్నారు.విద్యార్థుల జీవితంలో పదవ తరగతి పరీక్షలు మొదటి అడుగని,మార్చ్ లో నిర్వహించే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.రాజన్న ఆలయంలో ఇటీవల జరిగిన పాప అపహరణ కేసును చాకచక్యంగా ఛేదించి రాష్ట్ర స్థాయిలో జిల్లా పోలీస్ వారు మంచి పెరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లలు చెప్పితే తప్పక పాటిస్తారనే ఉద్దేశ్యంతో ఖాకీ కిడ్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్లకు సైబర్ నేరాలకు జరుగు విధానం,ఎలా అరికట్టాలి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి రానున్న మూడు నెలల్లో జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో,పాఠాశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుదన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి , డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్ ,ఎస్.ఐ లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**
**-క్వింటాల్ కందులకు 7550 రూపాయల మద్దతు ధర**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే కందుల పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయంలోని అదనపు కలెక్టర్ చాంబర్ లో కందుల కొనుగోలు పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో కందుల కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1129 ఎకరాల 28 గుంటల భూమిలో కందుల సాగు జరిగిందని తెలిపారు.ప్రస్తుత వానాకాలం 6 వేల 211 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు . వానాకాలం 202425 సీజన్ లో ప్రతి క్వింటాల్ కందుల పంటకు 7550 రూపాయల మద్దతు ధర తప్పనిసరిగా అందించాలని అన్నారు. కందుల పంట కొనుగోలుకు వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్ లలో అనువైన కేంద్రాలను గుర్తించాలని సంబంధిత సహకార అధికారికి సూచించారు. కందుల పంట ను కొనుగోలు కేంద్రాల నుంచి సమీపంలో ఉండే స్టోరేజ్ పాయింట్ కు తరలించేందుకు వీలుగా రవాణా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మార్క్ ఫెడ్ వద్ద అవసరమైన మేరా గన్ని బ్యాగులు, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఎఫ్.సి.ఐ గోదాములు , ఇతర



గోదాముల వద్ద అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి కందుల స్టోరేజ్ కోసం ఎంపిక చేయాలన్నారు. కందులు కొనుగోలు అంశంలో సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కందులు కొనుగోలు వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెఫెడ్ అధికారి హబీబ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలిబేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, శాఖ మేనేజర్ రజిత, వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యధర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా

**-అనుమతులు లేకుండా టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న వైనం**

**-ప్రభుత్వ ఆదాయానికి గండి..**

తంగళ్ళపల్లి,జనవరి 18,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు.జెసిబి సాయంతో మట్టిని తవ్వుతూ టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోని అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.





# జీరో అకౌంట్ డబ్బులు డ్రాపై జడ్పీ సీఈవో విచారణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పారిశుద్ధ్య సిబ్బంది దుస్తుల కొనుగోలుకై జీరో అకౌంట్ ద్వారా డ్రా చేసిన నిధులపై జిల్లా పరిషత్ సీఈవో గీత శనివారము విచారణ జరిపారు. గత సంవత్సరం 15 ఆగస్టున దుస్తుల కొనుగోలుకై గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ జీరో అకౌంట్ ద్వారా రూ. 1 లక్ష 93 వేలు డ్రా చేసి ఇప్పటివరకు దుస్తులు అందించలేదని విధుల పట్ల ఎంపీడీవో రాజేందర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంబేద్కర్ సంఘ నాయకులు మంగలి చంద్రమోళి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. నిధుల డ్రా పై ఎంపీడీవోను విచారించారు. ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బంది స్టేట్ మెంట్ ను నమోదు చేసుకున్నారు. అన్ని విషయాలపై జడ్పీ సీఈవో సమగ్ర విచారణ జరిపినట్లు ఫిర్యాదు దారుడు చంద్రమోళి ఈ సందర్భంగా తెలిపారు. డ్రా చేసిన నిధులు రికవరీ చేసి, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో పై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విచారణలో ఎంపీడీవో రాజేందర్, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.






# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- టోర్నమెంట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి,జనవరి 18,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామ క్రికెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని ప్రారంభించారు.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం వల్ల యువతలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందని అన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని,స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు.స్నేహపూరిత వాతావరణం లో క్రీడల నిర్వహించుకుని గెలుపోటములను సహజంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు,మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,మందాటి తిరుపతి యాదవ్,పొన్నాల లక్ష్మణ్ గౌడ్,మిరాల శ్రీనివాస్ యాదవ్,శ్రీకాంత్,పవన్ , శ్రీనివాస్, కంకణాల లక్ష్మణ్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ

ప్రభాత వార్త ,ఇల్లంతకుంట:



అనారోగ్యంతో ఇటీవల మరణించిన కుటుంబాలకు బిటిఆర్ ఫౌండేషన్ సభ్యులు శనివారం బియ్యం అందించారు . పొత్తుర్ లో రాగటి లక్ష్మన్ , రేపాకలో ఇరుమల్ల బాలయ్య , సొమారంపేట లో సంకిటీ కుంటయ్య అకస్మాత్తుగా చనిపోగా వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల చొప్పున బియ్యం అందించారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి , రొండ్ల కరుణాకర్, గొట్టెముక్కుల శేఖర్, గుంటీ అనిల్, దయ్యాల అనిల్, బొల్లం రాంసాగర్, అంతగిరి అనిల్, మేఖ శ్రీనివాస్, గైని శ్రీనివాస్, ముడపెల్లి మధు, చేగుర్తి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# పెద్దలింగాపూర్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో సి సి రోడ్డు పనులు శనివారం ప్రారంభం అయ్యాయి . మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు దాదాపు ఐదు లక్షల సిసి రోడ్డు పనులను గ్రామ మాజీ ఎంపిటిసి కరేదా స్వప్న కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామములో అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఉన్న అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధి పనులపై మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి టౌన్‌షిప్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంగారిక టౌన్‌షిప్‌లో 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వంటి ప్రాథమిక మౌలిక వసతులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చేశారు. భగీరథ పైప్‌లైన్ రోడ్డు మధ్యలో విస్తరించినందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు. సుందరీకరణపై ఎమ్మెల్యే దృష్టిఅంగారిక టౌన్‌షిప్‌ను సుందరీకరించడంలో భాగంగా రోడ్ల మధ్య డివైడర్ల ఏర్పాటు చేసి, పూల మొక్కల నాటకం చేపట్టాలని సూచించారు. ప్రజల కోసం ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ చర్యలు అత్యంత అవసరమని అధికారులకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, "అంగారిక టౌన్‌షిప్ వాసుల సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, ప్రతి పనిని సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మా బాధ్యత," అని తెలిపారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం పాటించడమే తమ



లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధికి సంబంధించిన అన్ని చర్యలను వేగంగా పూర్తి చేసి అంగారక వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇవి స్థానికుల అభివృద్ధికి ఊతమిచ్చే చర్యలుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుధారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, దావు సంపత్ రెడ్డి, పోలు రాము, మాచర్ల శ్రీనివాస్, సాధిక్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పిల్లల భవిష్యత్తు కోసం

# గురుకులాలలో చేర్పించండి

### దేవంపల్లి ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం..

**మానకొండూర్, ప్రభాతవార్త :** ఎస్సీ,ఎస్టీ, బీసీ, పిల్లల భవిష్యత్తు కోసం తెలంగాణ గురుకులాల్లో చేర్పించాలని గురుకులాల కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్, మానకొండూరు దేవంపల్లి ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు. శనివారం మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలో తెలంగాణ గురుకులాల ప్రవేశాల కోసం పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రేనుగుంట బాబు ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదవ తరగతి ప్రవేశాల కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2025 పేరుతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాల్లో 6 నుంచి 9 తరగతుల్లో బ్యాక్ లాగ్ ల కోసం కూడా నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. గ్రామాలతో పాటు, మీ మండలంలోని విద్యార్థిని విద్యార్థులు గురుకులాలకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి, 01 వరకు చివరి తేదీ వరకు ఆన్లైనో నమోదుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయులు, పేరెంట్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన భవనాల నిర్మాణం కోసం స్థల పరిశీలించిన ఎమ్మెల్యే



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్, లింగాపూర్ గ్రామంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సందర్శించారు. శ్రీనివాస్ నగర్ గ్రామ కస్తూర్బా గాంధీ పాఠశాలల, లింగాపూర్ గ్రామ పిహెచ్సి సబ్ సెంటర్ నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నూతన భవనాల నిర్మాణ కోసం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్థలం పరిశీలించారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు విద్యార్థులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. భవన నిర్మాణ పనులను త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, ఏఎంసీ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కోండ్ర సురేష్, మార్కెట్ డైరెక్టర్ ఓదెలు, మండల కాంగ్రెస్ నాయకులు బుర్ర శ్రీధర్ గౌడ్, శంకర్, ఇర్ఫాన్, శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి నరేష్, బుర్ర శ్రీకాంత్, రాపాక సుభాష్, వీరయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిత సింగ్ నాథ్, పాఠశాల ప్రత్యేక అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రాంగణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన ప్రాంగణంలో ఉన్న వివిధ భవనాలను, కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ప్రాంగణ అభివృద్ధిపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంగణ అభివృద్ధికి గతంలో చేపట్టిన పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపైన కూడా ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రాంగణంలో పిచ్చిమొక్కలు గుబురుగా పెరిగి ఉండటం గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జేసీబీ సహాయంతో పిచ్చిమొక్కలను తొలగించే చర్యలు వెంటనే చేపట్టారు. ప్రాంగణంలో అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రాంగణం మరింత అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. మహిళా ప్రాంగణాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా మహిళల శిక్షణా కేంద్రాల అభివృద్ధితోపాటు వారి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తోడ్పడతామన్నారు. ఈ ప్రాంగణం ఒక నూతన ఆర్థిక అభివృద్ధి కేంద్రంగా అవతరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి, శిక్షణ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా అనేక చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, పులి కృష్ణ, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, పోలు రాము, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు

# శంకుస్థాపనలు

### మండలంలో బిజి బిజీగా గడిపిన మంత్రి పొన్నం



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో శనివారం రోజున రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనుల్లో రోజంతా బిజి బిజీగా గడిపారు. ఇందులో భాగంగా నవాబుపేట గ్రామంలో అంగన్ వాడీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, కొండాపూర్ గ్రామంలో సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన, సుందరగిరి గ్రామంలో సీసీ రోడ్, డ్రైనేజీ, బీటి రోడ్ (సింగిల్) నిర్మాణానికి శంకుస్థాపన, చిగురుమామిడిలో సీసీ రోడ్, డ్రైనేజీ, బీటి రోడ్ (సింగిల్), బీటి రోడ్ డబుల్, నర్సింహులపల్లిలో అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఓపెన్ జిమ్ ప్రారంభం వంటి అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. వీరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ యోగ్యానికి అనువైన భూములకు రైతు భరోసా, పూర్తి స్థాయిలో త్వరలోనే రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి పైరవీలు ఉండబోవన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్ ఎం రమేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లేక మూతబడిన ప్రభుత్వ పాఠశాల

**చిగురుమామిడి, ప్రభాతవార్త :**

చిగురుమామిడి మండలంలో బొల్లోనిపల్లి గ్రామం (గాగిరెడ్డిపల్లి) లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత రెండు సంవత్సరాల నుండి విద్యార్థులు లేకపోవడంతో విద్యాశాఖ మూసివేసింది. దీంతో పాఠశాల నిరుపయోగంగా, పిచ్చి చెట్లు పెరిగి పాడుబడిన విధంగా మారింది. పెండింగ్ ఉండటంతో పశువులను సైతం కట్టి వేసి ఉన్న దృశ్యం శుక్రవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇలా మూత బడిని, మూసివేయబడిన పాఠశాల భవనాలు సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉండాల్సిందేనా ? ప్రత్యామ్నాయ మార్గాలు, తిరిగి ఉపయోగంలోకి తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తే బాగుటుందని సమీప గ్రామాల ప్రజలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



## రెవెన్యూ ఇంచార్జీ ఆర్ఐ ఇల్లందకుంటకు బదిలీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త :**

చిగురుమామిడి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జీ ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఇ సంతోష్ కుమార్‌ను కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ కె లక్ష్మి కిరణ్ ఉత్తర్వుల మేరకు చిగురుమామిడి నుండి ఇల్లందకుంట మండలంనకు శుక్రవారం రోజున బదిలీ చేసినట్లు తహశీల్దార్ ఎం రమేష్ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కార్యాలయంలో ఆర్ఐ1, కర్ర తారాదేవి, ఆర్ఐ2, వీర్ల ఆరుణ్‌కుమార్‌లు పనిచేస్తుండగా సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్లు తహశీల్దార్ తెలిపారు. గత వారం రోజుల కిందట ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జక్కుల రాములు అనే రైతును ఇంచార్జ్ ఆర్ఐ సంతోష్ కుమార్ బూతులు తిట్టి కించపరిచిన విషయంలో సదరు రైతు అవమాన భారంతో కలెక్టర్, ఆర్‌డీఓకు ఫిర్యాధు చేసిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

**పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేయాలి ఎంఈవోల సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని, అందుకు ఏ సౌకర్యాలు కావాలన్నా సమకూరుస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మండల విద్యాధికారులు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలు, హాస్టళ్లను తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మతులను ఎప్పటికప్పుడు చేయిస్తూ విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. హాస్టళ్ళను తనిఖీ చేస్తూ తనిఖీ రిపోర్ట్ ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, పరిశుభ్రత నేర్పిస్తూ భోజనం వృథా చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తరగతుల వారీగా బ్యాడ్జీలు అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో విటమిన్ గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ సూచనలతో ఎకో క్లబ్, కాన్సియస్ క్లబ్, ప్రహరీ క్లబ్ ల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలతో క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాలను అన్ని స్కూళ్లలో నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్పులకు తీసుకెళ్లాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులకు తీసుకెళ్తే వాళ్లకు ఎంతో జ్ఞానం, అనుభవం వస్తుందన్నారు. స్నేహితలో భాగంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై, కెరియర్ ఆప్షన్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జెన్య ఫౌండేషన్ అందించిన సైన్స్ కిట్లను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు అన్ని అంశాలు నేర్పించాలన్నారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ పొందిన విద్యార్థులతో పండుగలకు అనుగుణంగా సామాగ్రి తయారు చేసి ప్రదర్శన నిర్వహించాలన్నారు. ఇందులో సంబంధిత ఉపాధ్యాయులను భాగస్వాముల్ని చేయాలన్నారు. ప్రతి ఎంఈఓ పాఠశాలలతో పాటు అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలని చెప్పారు. హెచ్ఎంల నుంచి నివేదిక తెప్పించుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పాఠశాలకు అందిస్తున్న చెకుముకి మ్యాగజైన్లను విద్యార్థులు చదివేలా చూడాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో విద్యార్థుల ప్రగతి ఉపాధ్యాయులు చెప్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడి బయట ఉన్న చిన్నారుల వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. వలస కూలీల పిల్లలకు చదువు చెప్పించాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపించి రివ్యూ రాసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాల ప్రగతిని చర్చించారు. డాగ్ బైట్ ఓరియంటేషన్, టెడ్ ఎడ్, ఒలింపియాడ్, స్నేహిత, స్కిల్ డెవలప్మెంట్, ప్రైవేట్ పాఠశాలలతో ఎంఓయూ ఒప్పందం, జెన్య ఫౌండేషన్ శిక్షణ, సైన్స్ ల్యాబ్, సైన్స్ కిట్లు, స్వర మాధురి, యాంకరింగ్, కోడింగ్, వర్క్ ఎడ్యుకేషన్, సీడ్ బాల్, వర్మి కంపోస్ట్, కంప్యూటర్ శిక్షణ, సైన్స్ మ్యూజియం, ఒకేషనల్ ఎడ్యుకేషన్, ఎకో క్లబ్స్, జేసీఈసీ క్లబ్, కాన్సియస్ క్లబ్, బుధవారం బోధన, మూవీస్ క్లబ్, పీటీఎం, టీఎల్ఎం, మ్యాథ్స్ టీచర్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం, కేజీబీవీల్లో వాయిస్ ఫర్ గర్ల్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కృష్ణస్వామి,ఎంఈఓలు పాల్గొన్నారు.

# 46వ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ మున్సిపల్ మేయర్ యాదగిరి సునీల్ రావు గారు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ నెల 18నుండి 20 వరకు పోటీలు జరగనున్నాయి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు కూడా ఒక లక్షయాన్ని ఎన్నుకొని లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని క్రీడాకారులకు సూచించారు. హ్యాండ్ బాల్ క్రీడా ప్రపంచంలోనే చాలా వేగవంతమైన క్రీడా, ఈ క్రీడను అందరూ ఆదరించాలని హ్యాండ్ బాల్ క్రీడా ఒలంపిక్ క్రీడ, కావున హ్యాండ్ బాల్ క్రీడ అభివృద్ధి కోసం అహర్నిశలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్,జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందలి మహిపాల్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, తెలంగాణ ప్రాధికార సంస్థ అబ్జర్వర్ దీపక్ ప్రసాద్ ,జుంజుపల్లి వివేక్ గారు ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ కుమార్ , నెమలికొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, ట్రెజరర్ కనకయ్య, రెఫ్రిజ్ బోర్డు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి,వివిధ జిల్లాల ప్రధాన కార్యదర్శులు కనపర్తి రమేష్, చింతకాయల పుల్లయ్య, పాప్లవట్ శంకర్ నాయక్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు,మల్లేష్, శ్రీనివాస్, రాజశేఖర్, జయంత్, అమర్ ,శివాజీ,సాయి పాల్గొన్నారు అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ తెలిపారు.



## సామూహిక శ్రీమంతాలు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** తిమ్మాపూర్ మండలం పోలంపల్లి, నర్సింగాపూర్ అంగన్వాడి కేంద్రాల శనివారం సామూహిక శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. అనుపురం యాదాదేవి వెంకటేశ్వర్ల కుమారుడు అనుపురం రఘువీర్ పుట్టినరోజు సందర్భంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విలేజ్ డాక్టర్ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, ఇస్రాత్, జెడ్పిహెచ్ఎస్ ఇన్చార్జి హెచ్ఎం రమేష్, పిఎస్ హెచ్ఎం రవీందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ మధుమిత రెడ్డి, అంగన్వాడి టీచర్లు సుమలత, రేణుక, రాజేశ్వరి, సిఏలు పద్మ, లత, ఆశ వర్కర్లు రేణుక, భాగ్యలక్ష్మి, గర్భిణి స్త్రీలు, తల్లులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ శాఖల సంబంధిత అధికారులు స్టేజీ, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, అలంకరణ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వేడుకలకు హాజరయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించాలని, ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన కోసం స్టాళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 108, 102, బాల రక్షక్, సఖి వాహనాలను ప్రదర్శనలో ఉంచాలన్నారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పేర్లను పరిశీలించి నివేదికలు పంపాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోమహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## యువజన రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలో ఎదురులేని విజయం సాధించిన జక్కిది శివ చరణ్ రెడ్డిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లాలో యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు యువజన నేతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరవింద్ తొర్తి, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర 4వ సభలను జయప్రదం చేయండి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో కష్టజీవుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25, 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగనున్నాయని కావున 25న సంగారెడ్డిలో జరుగు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, కష్టజీవులు, పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి రాష్ట్ర సిపిఎం మహాసభలను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ మండల నాయకులు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్ మాట్లాడుతూ.... గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి భవిష్యత్తులో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు ఈ సభ వేదిక అవుతుందని, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలో రైతులు, మహిళా కార్మికులు, విద్యార్థి యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు వేదిక అవుతుందని అన్నారు. ఈ మహాసభలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి రాఘవులు, అలాగే రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, అగ్ర నాయకులు పాల్గొనడం జరుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, కార్మికులు రాజనర్సు, కదుదుల రవి, గూడ లచ్చిరెడ్డి, అలువల అంజయ్య, అల్వాల నాంపల్లి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని, హోంశాఖ సహాయ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోయినిపల్లి మండలంలో ఉన్న 23 గ్రామాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కోసం కోటి 15 లక్షల రూపాయల నిధులు కేటాయించిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశు రాములు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కి పాటుపడేది బిజెపి ప్రభుత్వం అని, దేశాభివృద్ధి లో గ్రామాల అభివృద్ధి కీలకం కాబట్టి కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకొని దేశాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, బొంగుని అశోక్ గౌడ్, సుంకపాక ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, రాజూరి కిరణ్, కళ్యాణం అనిల్, సిరిగిరి వెంకటేష్, గంగాధర్ చారి, అనిల్, సాయికుమార్, రాజేశం, మెరుపుల గంగాధర్, రామానుజం, ధర్మేందర్, అజయ్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో డప్పు కళాకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డప్పు కళాకారులు, మాదిగ పెద్దలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని డప్పులతో దరువులు వేస్తూ డప్పు కళాకారులంతా ఏకమై వర్గీకరణ సాధించుకోవడం కోసం ఫిబ్రవరి 7న, హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 20న హన్మకొండ జిల్లా కేంద్రంలో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సదానందం, అనిల్, వినోద్ కుమార్, రమేష్, వెంకటేశం, సమ్మయ్య, కొమురయ్య, శ్రీనివాస్, రామస్వామి, ఐలయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన కంబాల లచ్చయ్య కుమారుడు కంబాల రాజు గత మూడు రోజుల క్రితం మరణించడంతో శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని సానుభూతి తెలిపారు. ఎంతో భవిష్యత్తు కలిగి ఉన్న కంబాల రాజు చిన్నతనంలోనే ఇలా జరగడం దురదృష్టమని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఇలాంటి సమయంలోనే మనోధైర్యంగా ఉండాలని, ఏ లోకంలో ఉన్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు బోయినిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆధ్వర్యంలో కోరెం ప్రాథమిక పాఠశాల యందు మహిళా సిబ్బంది పింకిల్‌యాదవ్ ద్వారా బోయినిపల్లి మండల పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 100 డయల్ ప్రాధాన్యతను వివరించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్, ఎవరైనా ఆకతాయిలు ఏడిపిస్తే షీ టీం నెంబర్ 8712656425 కి గాని ఫోన్ చేయాలని తెలిపారు.



హుజూరాబాద వార్త

# మందకృష్ణ మాదిగపై అవమానకరమైన వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కమలాపూర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రామ్మూర్తి బహిరంగ క్షమాపణ చెప్పాలని



డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయమై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ఫిర్యాదు చేశారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నిర్విరామంగా ఉద్యమం చేస్తూ ఏ ఒక్కరోజు కూడా ఇతరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గాని, అవమానించడం గాని చేయలేదని మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులకు అందరికి క్రమశిక్షణ నేర్పించారని అన్నారు. మందకృష్ణ మాదిగ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి బహిరంగ క్షమాపణ కోరాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన పరిస్థితి వస్తుందని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.

# "వార్త" ప్రతి అక్షరం ప్రజల కోసమే -- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సమాచారం అందిస్తూ పరిష్కార దిశగా ప్రచురించబడే ప్రతి అక్షరం ప్రజల కోసమే అనే విధంగా "వార్త" పత్రిక పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. శనివారం వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన నివాసం లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజా సమస్యలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా పాత్రికేయులు పని చేయాలన్నారు. పత్రికలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇచ్చే సమాచారం సరైనదిగా ఉండాలని కోరారు. తప్పుడు సమాచారాలతో మంచి జరగాల్సింది కాకుండా, చెడు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం శంకర్, పెంతల సంపత్, కుంబోజి కరుణాకర్ చారి, నామతాబాద్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అక్కనపెల్లి ఉపేందర్, నాగుల వంశీ గౌడ్ పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణలో మరింత అప్రమత్తంగా ఉండాలి

- విధి నిర్వహణ సమయంలో వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య

నిర్వహణ విషయంలో మరింత అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం కలెక్టర్ గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామగుండం వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిఓల రోగులతో సిబ్బంది ప్రవర్తించే తీరు, తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని లేబర్ రూమ్, ఎంఐసియు, నూతనంగా నిర్మించిన బ్లాక్‌లోనే మెడికల్ వార్డు, ఐసియులను కలెక ్టర్ పరిశీలించి, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తూ మరింత మెరుగ్గా పనులు జరగాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు విధి నిర్వహణ సమయంలో అందుబాటులో ఉండాలని, ఔట్ పేషంట్ వచ్చే సమయంలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన ప్రజలకు శస్త్ర చికిత్సలను నిర్వహించాలని అన్నారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో గల నర్సింగ్ కళాశాలను కలెక్టర్ సందర్శించి, విద్యార్థులకు జరుగుతున్న తరగతుల వివరాలను ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రాజు, డాక్టర్ రేణుక, డాక్టర్ అశోక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసూన, వైస్ ప్రిన్సిపల్ సుశీల, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# సామాజిక బాధ్యతలో ఎల్లప్పుడూ సింగరేణి ముందుంటుంది

- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య
- పెంచికల్‌పేటలో ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతే కాకుండా పరిసర, ప్రభావిత గ్రామాల మౌళిక వసతుల కోసం సామాజిక బాధ్యతగా సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని, అందులో భాగంగానే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా శనివారం పెంచికల్‌పేట గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో సంస్థ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పెంచికల్‌పేట గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, పెంచికల్‌పేట గ్రామ కార్యదర్శి




తిరుపతి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు, ప్యారా మెడికల్ సిబ్బంది, పెంచికల్‌పేట గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# మెంబర్ షిప్ తీసుకొని ఎఐటియుసికి ఆర్థిక బలం చేకూర్చాలి

- ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్
- జిడికె 1వ గనిలో మెంబర్ షిప్ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో 7వ సారి జరిగిన ఎన్నికల్లో ఎఐటియుసిని గెలిపించి గుర్తింపు సంఘంగా కార్మికులు ఆదరించినప్పటికని, సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కార్మిక వర్గం యూనియన్ మెంబర్ షిప్ తీసుకొని ఆర్థిక బలం చేకూర్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ గనిలో ఎఐటియుసి మెంబర్ సిప్ కోసం కార్మికులచే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎఐటియుసి గెలిచిన పది నెలల తర్వాత యాజమాన్యం గుర్తింపుపత్రం ఎఐటియుసికి ఇవ్వడం జరిగిందని, గుర్తింపు పత్రం తీసుకున్న తరువాత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యంకు లేఖ రాసిన మీదట యాజమాన్యం నవంబర్ 28న కొత్తగూడెంలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఇందులో కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. నిత్యం కార్మికుల వెన్నంటే ఎఐటియుసి ఉంటుందని, ఎఐటియుసిలో కార్మికులు అధిక సంఖ్యలో మెంబర్ షిప్ తీసుకొని యూనియన్‌ను ఆర్థికంగా బలోపేతం చేసి యూనియన్ పోరాటాలకు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి పోశం, రంగు శ్రీను, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేష్, నేరెళ్ల తిరుపతి, కొప్పుల లింగయ్య, పెరుమాండ్ల రమేష్, సంపత్ రావు, నరేష్ తదితరులున్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య
- జూట్ బ్యాగ్ కోర్సు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ద్వారా ఇచ్చే వృత్తి విద్య శిక్షణ ద్వారా మహిళలు వారు తయారు చేసిన ఉత్పత్తులను చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ మేషర్స్ కింద స్వయం ఉపాధి పొందే శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంలో భాగంగా పెంచికల్‌పేటలోని కమ్యూనిటీ హాల్‌లో యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత జూట్ బ్యాగ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య హాజరై శిఓణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ మహిళలు ఆర్థికంగా స్థిరపడే విధంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, పెంచికల్‌పేట గ్రామ కార్యదర్శి తిరుపతి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు, శిక్షణకు వచ్చిన మహిళలున్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం గోదావరిఖని గాంధీ నగర్‌లోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ముఖ్య అతిథిగా హాజరై ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు దామోదర్ రెడ్డి, ఓదెలు, రాజలింగం, రాజనర్సు, వీరేందర్, శ్రీనివాస్, స్వరాజ్యం, నర్మదా, అశ్విని, కళావతి, బానమ్మ, రాజేశ్వరీ, స్వామి, రవీందర్, రాజబాబు, రాజలింగం, లింగమ్మ, నర్సయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## కేజీ విల్ ట్రాక్టర్లతో రోడ్లు ధ్వంసం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలో వరి పంట పొలాలకు దక్కులు దున్నే సీజన్ కావడంతో కేజీవిల్ తో ట్రాక్టర్లు ఎలాంటి సేఫ్టీ లేకుండా రోడ్లపై వెళ్లడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ట్రాక్టర్ యాజమాన్యం నిర్లక్ష్యం వహించడంతో ప్రజాధనం దుర్వినియోగ అవుతుంది. ఎన్నిసార్లు పోలీసు వారు టాక్టర్ యాజమాన్యానికి అవగాహన కల్పించిన పట్టించుకోకుండా తగు సేఫ్టీ లేకుండా, ట్రాక్టర్లను నడిపిన కేసులు వేస్తామని చెప్పిన, చట్టాలు బోర్డులకే పరిమితమవుతున్నాయి. టాక్టర్ యాజమాన్యులు, డ్రైవర్లు పట్టించుకోవడం లేదు. ఎలాంటి సేఫ్టీ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ట్రాక్టర్లను సీజ్ చేసి జరిమానలు విధించి రోడ్లను, ప్రజాధనాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సర్వేను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

-అదనపు కలెక్టర్ వేణు

ఓదెల ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల అమలులో భాగంగా ఓదెల మండల కేంద్రం లో శనివారం జరుగుతున్న నాలుగు పథకాల లబ్ధిదారుల సర్వే కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సర్వే ని నిర్దిష్ట సమయం లో పూర్తి చేయాలని సర్వే నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు ప్రతి గ్రామం లో పకడ్బందీగా సర్వే నిర్వహించి అర్హత గల లబ్ధిదారులను గుర్తించాలి అని అన్నారు మండలంలోని ఇందుర్తి గ్రామ శివారు పరిధి లో కొంత సాగు కి యోగ్యం కాని భూములు ఉన్నాయని వాటిని గుర్తించడం జరిగిందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ బి యాకన్న మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కిరణ్ సంధ్య సర్వే బృందం అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి భజన సేవలో శ్రీరామాంజనేయ భజన కళాబృందానికి అవకాశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

శ్రీవారి భజన సేవలో యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్ ఆలయానికి చెందిన శ్రీ రామాంజనేయ భజన కళా బృందం వారికి అవకాశం లభించింది. తిరుమల శ్రీవారి సన్నిధిలో అఖండ హరినామ సంకీర్తన వేదికపై భజన సేవలో శ్రీ రామాంజనేయ భజన కళా బృందం వారు పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ టిటిడి ఆహ్వానం పంపినట్లు ఆలయ కమిటీ సభ్యుడు గడ్డం తిరుపతి యాదవ్ తెలిపారు. శ్రీవారి సన్నిధికి 15 మంది సభ్యుల బృందం భజన సేవ చేయడానికి తిరుమలకు వెళ్లనున్నారని ఆయన తెలిపారు. పగలు రెండు, రాత్రి వేల రెంగు గంటల చొప్పున భజనలో పాల్గొనే అవకాశం ఇస్తారని తెలిపారు. భజనల్లో పాల్గొనే భక్తులకు రెండు రోజుల ఉచిత వసతి, భోజనం, ఒక్కొక్కరికి మూడు చొప్పున లడ్డూ ప్రసాదం, ఉచిత దైవ దర్శనం చేయిస్తారని తెలిపారు. బృందంలో సభ్యులు మారెల్లి రాజిరెడ్డి, సదానందం, పూసాల సంపత్, తేజ నర్సయ్య, కాసుల శ్రీనివాస్, లక్ష్మి రాజ్యం, సారంగపాణి, భాగ్యలక్ష్మి, శాంత, సుజాత, సరోజ, గ్యాస్ రాజయ్య ఉన్నారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న అల్పాదాయ వర్గాల వారికి అరకొరగా కేవలం 25 శాతం మందికి మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసి చేతులు దులుపుకోవడం పట్ల బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో రేషన్ కార్డు దరఖాస్తు దారులు గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పంపమని వినతి పత్రం అందచేశారురాగంపేట గ్రామంలో 290 మంది దరఖాస్తు చేస్తే 69 మందికి మాత్రం వచ్చాయని చెబుతూ మిగిలినవారికి ప్రభుత్వ అధికారులు మొండి చేయి చూపిస్తున్నారని చొప్పదండి మండలములో మూడువేల మంది రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేస్తే 790 మంది తో జాబితా విడుదల చేసి మమ అనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డు లు జరీచేయలేదని విమర్శిస్తున్న స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అల్పాదాయ వర్గాలు అందరికీ రేషన్ కార్డులు అందచేస్తారని భావించామని కానీ రేవంత్ రెడ్డి పాలన రేషన్ కార్డు లు ఇవ్వలేని పాలన గా తయారయ్యిందని ఎద్దేవా చేసారు.అత్యంత ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో 20 కుటుంబాలు రేషన్ కార్డు సమస్యలతో సతమతమవడం రాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్థ పాలనకు తార్కాణమని రేషన్ కార్డు



లేకపోవడంతో విద్యార్థుల స్కాలర్షిప్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ యోజన లాంటి పథకాలు కూడా వర్తించే పరిస్థితి ఉండదని అన్నారు.కార్యక్రమంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు ఎరుకల తిరుపతి గౌడ్, యాంసాని మల్లేష్ బొమ్మరవేని సంతోష్ సిరవేణి సమత, అలిశెట్టి మల్లేశం దీకొండ అనిల్ కుమార్, పెరం పవన్, రాచకొండ లక్ష్మణ్,దుర్మట్ల శైలజ, నీలం మమత, బొమ్మరవేని రవి, అయితర వేణి స్వప్న, అయితరవేని కనకలక్ష్మి, దయ్యాల మోనిక, కత్తెర్ల రాములు, బోనగిరి నవీను, గొల్లపల్లి మునీందర్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, భూత గడ్డల సంతోష్, ఈర్ల నవీన్ పాలనకుల మునిందర్ , సింగసాని సంతోష్, దీకొండ అనుష యమ లక్ష్మణ్, కొత్తపెల్లి కళ్యాణి, కొత్తపెల్లి రజిత , తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**5064 విద్యార్థుల హాజరు ..**

**ప్రిన్సిపల్ పి.మంగతాయారు**

**చొప్పదండి ప్రభాతవార్త** దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా పేరుగాంచిన చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది శనివారం ప్రవేశ పరీక్షలు విద్యాలయ సమితి ఆధ్వర్యంలో పకడ్బందీగా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు ఆరవ తరగతిలో ప్రవేశ ము కోరుతూ6806 మంది విద్యార్థులు ప్రవేశపరీక్షకు ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తులను సమర్పించారు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో 5064 మన విద్యార్థులు ప్రవేశపరీక్ష కు హాజరయ్యారని ప్రిన్సిపల్ పి మంగతాయారు తెలిపారు 1742 మందు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని తెలిపారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 74.4 శాతం మంది విద్యార్థులు



ప్రవేశపరీక్ష రాసారని తెలిపారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు అన్నిచోట్ల ప్రవేశ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించమన్నారు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీ నుండి ఖమ్మం లో నిర్వహించే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ అండర్ 17 విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు కు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లిజిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల విద్యార్థి పిట్టల అక్షయ (9వ తరగతి) ఎంపికైనారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. జగిత్యాల లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్ లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టు కు ఎంపికయ్యారని తెలిపారు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో పాల్గొనే పి. అక్షయ ను , శిక్షణ ఇచ్చిన పాఠశాల



వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణ లను ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ అమ్మాయిలు ఎక్కువగా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఈ విద్యార్థిని అభినందించారు.

## నూతన రేషన్ కార్డుల సర్వేను పరిశీలించిన ఆర్డిఓ



**మల్యాల, ప్రభాతవార్త** ప్రభుత్వం రేషన్ కార్డు లేనివారికి నూతన కార్డుల మంజూరుకై మల్యాల మేజర్ పంచాయతీలోచేపట్టిన సర్వే తీరును శనివారం జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ పరిశీలించారు, ఈ సందర్భంగా పంచాయతీ అధికారులు పలు వార్డు లలో కుటుంబాల వద్దకు వెళ్లి నమోదు చేస్తున్న వివరాలను ఆయన పరిశీలించారు, సర్వేనం తర్వాత కట్టిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు, ఆయనతోపాటు మల్యాల తహసీల్దార్ మునీందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి, గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్ తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*గంగాధర.. ప్రభాత వార్త*

వార్త దిన పత్రిక నూతన సంవత్సరా క్యాలెండర్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన నివాసం లో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వంనికి మధ్య వారధి పనిచేస్తున్న వార్త దిన పత్రిక అభినందన్నీయ అని అన్నారు.ఈ కార్యక్రమం లో ముత్యం శంకర్.సంపత్ .కరుణాకర్ చారి. శ్రీనివాస్. ఉపేందర్. వంశీ పాల్గొన్నారు



# చొప్పదండి వార్త

## విద్యుత్ సమస్య తీర్చిన ఎమ్మెల్యే

*గంగాధర.. ప్రభాత వార్త*



గంగాధర మండలంలోని తొమ్మిది దవ వార్డ్ లొవిధ్యుత్ ట్రాన్స్ఫర్మార్ల లొడు సరిపోక కరెంట్ సమస్య ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చెప్పగానే.తన ఆదేశాలతో ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేసి న విద్యుత్ అధికారులు. పరిశీలించి 25( ఉన్న ట్రాన్స్ఫర్మర్ బదులు 63 ( ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేసి శనివారం రోజున బిగించారు.విద్యుత్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్రి లత. కాలనీ వాసులు పాల్గొన్నారు.


## మల్యాలలో ముగిసిన ఉపాధి హామీ సోషల్ ఆడిట్

మల్యాల, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా మల్యాల మండలంలో 20232024 సంవత్సరంలో చేపట్టిన పనులపై శనివారం మండల పరిషత్ లో సోషల్ ఆడిట్ నిర్వహించారు, మండలంలోని 19 గ్రామాలలో ఇప్పటికే గ్రామస్థాయిలో జరిగిన పనులపై ఆడిట్ నిర్వహించిన అనంతరం మండల స్థాయి ఆడిట్ చేపట్టగా, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్ లు రికార్డుల నిర్వహణ, ఎంబి మాస్టర్ దిద్దుబాట్లు వంటి అంశాలపై జరిగిన అవకతవకలను గుర్తించగా,,వీటి విలువ రూ,25,390 ల రికవరికి ఆదేశించారు, ఇకముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ మదన్మోహన్ ఆదేశించారు, కార్యక్రమంలో డిఏఓ దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో స్వాతి, ఎంపీ ఓ ప్రవీణ్ ,ఏపీ శ్రీనివాస్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మనోజ్, సోషల్ ఆడిట్ అలీ, ఎస్ఆర్పి సుశీల టిఏలు జలపతి ,లావణ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మే ట్లు పాల్గొన్నారు,

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

చండూరు ప్రభాతవార్త



చండూరు పట్టణంలో గల కస్తాల ఎక్స్ రోడ్ వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర 29 వ వర్ధంతి వేడుకలను శనివారం చండూరు మండల, పట్టణ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మోగుదాల పార్వతమ్మ , పాల్గొని నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కమిటీ మెంబర్ ఎండి షరీఫ్ , మండల నాయకులు అబ్బనబోయిన అంజయ్య యాదవ్, చండూరు పట్టణ నాయకులు గంట అంజయ్య, సీనియర్ నాయకులు బోడ బిక్ష మయ్య, సాపిడి నరసింహ, సింగిరి కొండ అనిల్ , నందగిరి కృష్ణయ్య ,సాయం కనకయ్య, జేమ్స ,కా రింగు గిరి తదితరులు పాల్గొన్నారు

# కీర్తనల ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- త్యాగరాజ ఉత్సవాలను ప్రారంభం**

వేములవాడ, ప్రభాతవార్త.



కీర్తనల ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నాద బ్రహ్మలయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి 72వ ఆరాధన ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న సద్గురు త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలకు చరిత్ర ఉందని అన్నారు. గత ఏడు దశాబ్దాలుగా ప్రతి ఏటా ఆరాధన ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఇది చాలా గొప్ప విషయం మనకు గర్వకారణమని అన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న ఆలయంలో 72 సంవత్సరాలుగా నిర్విరామంగా ఈ కార్యక్రమం కొనసాగడం అభినందనీయమని అన్నారు. పెద్దలు సాంబయ్య ప్రారంభించిన ఈ ఉత్సవాలు నేటికీ కొనసాగుతున్నాయని, రామభక్తి పరశంతో వేలాది మహత్తరమైన కీర్తన రచించారని అన్నారు. వారి జీవిత చరిత్రను బావితరాలకు తెలియజేయాలని అన్నారు. త్యాగరాజ ఉత్సవాలు కళలను కాపాడుతూ, భక్తి భావం పెంపొందించడానికి ఎంతో కృషి చేస్తాయని అన్నారు. రాజన్న ఆలయాల్లో కళలను కాపాడే విధంగా సాంస్కృతిక కళాశాల నడపటం జరుగుతుందని అన్నారు. దాన్ని అప్ గ్రేడ్ చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే రోజుల్లో వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని మరో 100 సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాజన్న ఆలయంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.




## స్టడీ మెటిరియల్స్ అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వెంకట్ ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశం చేతుల మీదుగా 32 మంది 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు 12వేల రూపాయల విలువజేసే స్టడీ మెటిరియల్స్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడేపు రాజేశం, మండల విద్యాధికారి మురళీ, ఫౌండేషన్ మెనేజర్లు ప్రతాప్, శంకర్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులున్నారు.

# వ్యవసాయ యోగ్యం కానీ భూములను జాబితా నుంచి తొలగించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**
**- ధర్మారంలో సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసాకు సంబంధించిన జాబితా నుంచి వ్యవసాయ యోగ్యం కానీ భూములను తొలగించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మండలంలోని ధర్మారంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పతకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులను గుర్తించి వారికి ఆయా



పతకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ ఎనివాస్, విజయ్ ప్రకాష్ రావు, డిప్యూటీ తహాశీల్దార్ ఎట సందీప్, పంచాయతీ కార్యదర్శి తదిత రులున్నారు.

## మాల మహానాడు మండల ఉపాధ్యక్షునికి పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



మాల మహానాడు కొనరావుపేట మండల ఉపాధ్యక్షుడు మాదాసు భూమయ్య తల్లి మాదాసు శాంతవ్వ ఇటీవల మృతి చెందగా, భూమయ్యను, వారి కుటుంబ సభ్యులను మాల మహానాడు మండల కమిటీ నాయకులు శనివారం పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు మందాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సుధాకర్, క్యాషియర్ కులేరు చంద్రయ్య, ఎరవెల్లి ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు మాసం జనార్ధన్, మండల కమిటీ సభ్యులు బత్తుల స్వామి, అంగూరి శంకర్, తీపిరి లక్ష్మణ్, తీపిరి పర్శ రాములు, పులి రాజు, జిల్లా కమిటీ మెంబర్ ఎర్ర ఆగేష్ తదితరులున్నారు.

## శివదిక్ష సత్రంకు క్వింటల్ బియ్యం అందజేత

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడలోని శివదిక్ష సత్రంనకు ఒక క్వింటల్ బియ్యం వాసలమర్రి గోపి లడ్డు దాతగా శనివారం ఇవ్వడం జరిగింది. వారికి రాజన్న ఆశీస్సులు ఏళ్ల వేళలా ఉండాలని సత్రం వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్రం గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, కోశాధికారి, బిజెపి పట్టణ అధ్యక్షులు డా. రాపెల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రమణయ్య, ఇంచార్జి కనకయ్య, గురుస్వామి తమ్మల భీమన్న పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేయిత్రి సోనియా గాంధీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తు చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికల్లో ఉద్యోమకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అదేవిధంగా ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ వేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు బస్సు పాస్‌తో సహా రైల్వే పాస్ ఇవ్వాలని, కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాలు ఛత్తీస్‌ఘఢ్, జార్ఖండ్‌లోని ప్రభుత్వాలు ఉద్యమకారులను గుర్తించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. నేడు మానుకోట యాత్రను తెలంగాణ ఉద్యమకారులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాడ నారాయణ రెడ్డి, తోడేటి శంకర్ గౌడ్, అనుముల కళావతి, శంకర్ నాయక్, వీరలాల్, ఒల్లాల మల్లేశం, మామిడి వీరేశం, అందా రాజ్‌కుమార్, బుంగ మహేష్ తదితరులున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి జనవరి 18 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెంబర్ వెంకటి ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు, తెలుగుజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీ రామారావుదే అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు అభినందన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నుండి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫైర్ లో ఎంపికై, ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జరగనున్న దక్షిణభారత వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొనడానికి వెళుతున్న జిల్లా పరిషద్ బాలికల ఉన్నత పాఠశాల , మెట్ పల్లి కి చెందిన వర్షిత ,వాగ్దేవి ,మోంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల ,జగిత్యాల విద్యార్థి మనిదీప్ ,టీచర్ అభయరాజ్ మరియు గైడ్ టీచర్లు సతీష్,నవీన్ లను అభినందించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో మీ ప్రదర్శన ఉండాలని ప్రోత్సహించి సన్మానించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి కె రాము గారు, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మెట్ పల్లి ప్రధానోపాధ్యాయులు కనకతార,మోంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల సిస్టర్ జ్యోతిస్ మరియ పాల్గొన్నారు.

## రోడ్డుపై మురుగు నీటి ప్రవాహం

**- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రోడ్డుపైకి మురుగు నీరు చేరి ప్రవహించడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితి మండలంలోని కనగర్తి గ్రామంలో ఏర్పడింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డుపైకి మురుగు నీరు చేరుకుంది. దీంతో కాలినడకన వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ మురుగు నీటి గుండా కాలినడక వెళ్లే వారు, వాహనంపై వెళ్లే వారు ఒకేసారి వెళ్లే క్రమంలో కాలినడకన వెళ్లే వారిపై మురుగు నీరు పడుతుంది. రోడ్డుపై మురుగు నీరు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



# ప్రభుత్వ పథకాల అమలుకు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు**

**- అడవి శ్రీరాంపూర్‌లో సర్వే పరిశీలన**

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే పకడ్బందీగా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు అధికారులను ఆదేశించారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వేను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ అర్హులను గుర్తించి వారికి ఆయా పథకాలు అందించాలని, సర్వే ద్వారా అర్హులను గుర్తించి జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభల్లో ఆమోదం తరువాత పథకాలు అర్హులకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసాకు సంబంధించిన జాబితా నుంచి



వ్యవసాయ యోగ్యం కానీ భూములను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార సుమన్, ఎంపిడిఓ సురేష్, పంచాయతీ కార్యదర్శితోపాటు సర్వే సిబ్బంది ఉన్నారు.

# ఫెర్టిలైజర్ యజమానులు గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలి

**బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు తమ గోదాములను పట్టణ శివారులో ఏర్పాటు చేసుకోవాలని పట్టణం గోదాములు ఉండటం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తా లో ఫెర్టిలైజర్ లోడుతో ఉన్న లారీ దిగబడిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు మాట్లాడారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని నడి ఒడ్డున గల అంబేద్కర్ చౌరస్తాలో ఇలాంటి ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. పగటిపూట సమయంలో భారీ వాహనాలను పట్టణం లోపలికి ప్రవేశాలు కల్పించ వద్దని డిమాండ్ చేశారు. ఫెర్టిలైజర్ షాప్ యజమానులు గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గతంలో మున్సిపల్ అధికారులు నాలా పైకప్పు నిర్మా ణాలను



నాసిరకంగా చేపట్టడం వల్ల పైకప్పు నిర్మాణాలు కూలడంతో లారీ టైర్లు డ్రైనేజీలో ఇరుక్కు పోయాయని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ అధికారులు మరియు పోలీస్ యంత్రాంగం కట్టు దిట్టమని చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీపాద ట్రస్ట్ ద్వారా

# క్రీడలను ప్రోత్సహిస్తాం

**-ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు**

రామగిరి ప్రభాతవార్త:



శ్రీపాద ట్రస్టు ద్వారా మంథని నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శీను బాబు అన్నారు. శనివారం శ్రీ పాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు శ్రీను బాబు అందజేశారు. రామగిరి మండలం లోని రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభావతి శ్రీపాద రావుస్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరై టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించగ టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న అల్ రహీం టీం 12 ఓవర్లలో 96 పరుగులు చేయగా, తదుపరి బాటింగ్ చేసిన బోయిన్ పేట్ శివ టీమ్ 46 పరుగుల వద్ద ఓవర్లు ముగిసే సరికి 50 పరుగుల తేడాతో ఓడిపోయింది. విజేతలు గా నిలిచిన అల్ రహీం టీమ్ కు బహుమతులు దుద్దిల్ల శ్రీను బాబు చేతుల మీదుగా మొదటి బహుమతి 30,016 రూపాయలు, రెండోవ బహుమతి 15,016 క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేసారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ కన్నవారికి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని అన్నారు. క్రీడల్లో గెలపోటములు సహజమని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ క్రీడలను ప్రోత్స హించడమే కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట చెంద్రయ్య,ఆరెల్లి కొమురయ్య ,బర్ల శ్రీను, మోత్కూరి అవినాష్ ,కాటం సత్యం,ముస్కాల శ్రీనివాస్, కొరకొప్పుల తులసి రామ్,కోట రవీందర్ రెడ్డి,కొప్పుల గణపతి,దాసరి శివ,తీగల సమ్మయ్య,బంకు మల్లేష్,బోగి సంజీవ్,మట్ట రాజకుమార్,గాజు రఘుపతి,అంజి,తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29.వ వర్ధంతినీ శనివారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి స్వర్గీయ నందమూరి తారక రామా రావు గారి అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెండే రాజయ్య అభిమాన సంఘం నాయకులు మంథని లక్ష్మణ్ ఆకుల రాజబాబు మంథని లోఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన యుగపురుషుడు ఆని అన్నారు. తన కెరీర్లో ఆయన దాదాపు 320కి పైగా చిత్రాల్లో నటించారనీ. ఎన్టీఆర్ 1996 జనవరి 18న ఎన్టీఆర్ గుండెపోటుతో మరణించారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రజలు, అభిమానుల గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారనీ వారు అన్నారు.

## ఎన్టీఆర్ సేవలు మరువరానివి

**-మాజీ టిడిపి నేత నల్లవెల్లి శంకర్**

రామగిరి ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువరానివని మాజీ టిడిపి నేత నల్లవెల్లి శంకర్ అన్నారు .శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వన్ వరల్డ్ వన్ పీపుల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సేవకులు జ్యోతి ప్రజ్వలన పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నాయకులు నల్లవల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, పట్వారి వ్యవస్థ రద్దు, మండలాలు ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కన్వీనర్ ఈదునూరి ఆదినారాయణ ,ఛత్రపతి శివాజీ వ్యవస్థాపకులు జంగపల్లి శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నరసయ్య, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు తాటి పెల్లి శ్రీనివాస్, చిప్పకుర్తి కనకయ్య, మాజీ వార్డు నెంబర్ చిప్పకుర్తి లింగయ్య, శివలింగం, మొదలగువారు పాల్గొన్నారు .



# మంథని వార్త

## అతి త్వరలో నాణ్యతతో కూడిన సేవలు

**- టి ఫైబర్ ఎండి వేణు ప్రసాద్**

**- అడవి శ్రీరాంపూర్ గ్రామంలో సందర్శన**

ముత్తారం, ప్రభాతవార్త.



టి ఫైబర్ పైలెట్ ప్రాజెక్ట్ గ్రామమైన ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్‌లో ప్రజలకు అంతరాయం లేకుండా ఇంటర్నెట్, టివి సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేలా అతి త్వరలో పూర్తి చేయాలని పయనీర్ సిబ్బందిని టి ఫైబర్ ఎండి వేణు ప్రసాద్ ఆదేశించారు. అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ఇంటర్నెట్ కనెక్షన్ ఎలా జరుగుతుందో... వాటిలో నాణ్యత లోపాలను ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎలా ఇంటర్నెట్ సేవలు అందుతున్నాయని పర్యవే క్షించారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంను, జిల్లా పరిషత్ పాఠశాలను కూడా సందర్శించి, పిల్లలకు ఆన్‌లైన్ క్లాసెస్ ఎలా జరుగుతున్నాయని తెలుసుకున్నారు. ఆయనతోపాటు అధికారులు ప్రణవ్ కుమార్ తదితరులున్నారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ జట్టు విజయం

**-49 పరుగుల తేడాతో గెలుపు**

- **ఉత్కంఠగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**
- **రాణించిన ప్రదీప్,రఘుపతి**

రామగిరి ప్రభాతవార్త:



ఉత్కంఠ భరితంగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పొలిటికల్ జట్టుపై రామగిరి పాత్రికేయుల టీం 49 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం ఉదయం సెంటినరీకాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీనుబాబు పాల్గొని రాజకీయ జట్టు తరపున ఆడటం వల్ల మ్యాచ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలుతా టాస్ గెలిచిన పొలిటికల్ టీం ఫిల్డింగ్ ని ఎంచుకోగా, బ్యాటింగ్ బరిలోకి దిగిన ఓపెనింగ్ నుండి ప్రెస్ జట్టు పరుగుల వరదను పారించి,పొలిటికల్ టీం ఫీల్డర్లను మైదానం నలుమూలల పరుగులు పెట్టించారు. పాత్రికేయుల టీం మొత్తం 10 ఓవర్లకు గాను 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేయగా,తదుపరి బ్యాటింగ్ను ఆరంభించిన పొలిటికల్ టీం 10 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 66 పరుగులు తీశారు. దీంతో ప్రెస్ క్లబ్ జట్టు 49 పరుగుల తేడాతో విజయం సాధించింది. బౌలింగ్లో పాత్రికేయుల జట్టుకు చెందిన వార్త రిపోర్టర్ నేరెళ్ల ప్రదీప్ నాలుగు వికెట్లు తీయగ, మ్యాచ్ లో అర్ధ సెంచరీ సాధించిన గాజు రఘుపతి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. గెలుపొందిన పాత్రికేయుల జట్టు, క్రీడాకారులను ఈ సందర్భంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు అభినందించారు.

# ఉమ్మడి రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం

ధర్మపురి ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు నంది కూడలి వద్ద ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ నిరంతరంగా కృషి చేశారని, నిరుపేదల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వుప్పుల రామకృష్ణయ్య, తిరుమందాస్ శ్రీనివాస్, గుండారపు రాజశేఖర్, వొజ్జల పుల్లయ్య, తిరుమందాస్ సతన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఒరగంటి భార్గవరాం ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఉద్భవించిన పార్టీ టిడిపి అని పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పెట్టి పేదల కడుపు నింపారని పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండలాలు ఏర్పాటు చేసి ప్రజలకు రాజకీయాలను పరిచయం చేసిన మానవతవాది అని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తితో పరిపాలన చేశారన్నారు స్త్రీలకు సమానా హక్కు కల్పించాలని చట్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాగల్ల శంకర్, నల్ల మాణిక్యం, సాన స్వామి, సందేవేణి చిన్నరాజయ్య, ముదం లక్ష్మీరాజం,కొప్పుల స్వామి ,కందుకూరు తిరుపతి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

ఎండపల్లి,ప్రభాత వార్త:



మండలంలోని అంబారి పేట గ్రామ కూడలి వద్ద, టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్ టి ఆర్,) 29 వ వర్ధంతి సందర్భంగా, అభిమాని సముద్రాల రమేష్ గుప్త,ఆధ్వ ర్యంలోఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శనివారం ఘనంగా నిర్వహిం చారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేసిన సేవలను వివరిస్తూ ఒక ఆదర్శ ప్రాయంగా నిలుస్తుంది అని కొనియాడారు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తెలుగు వారికి చిరస్మరణీయుడు నీరు పేదలకు ప్రాత:స్మరణీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు.... సినీ రాజకీయ రంగాలలో విశ్వవిఖ్యాతుడు.. కీ. శే. నందమూరి తారక రామారావు వర్ధంతి సంద ర్భంగా ఆ మహనీయ చరితునికి నివాళి అర్పిస్తోంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సాగు చేయని భూములపై సర్వే షురూ

-సర్వే చేస్తున్న వ్యవసాయ,పంచాయతీ,రెవెన్యూ సిబ్బంది

ఎండపల్లి,ప్రభాతవార్త:

మండలంలో సాగు చేయని భూములను గుర్తించేందుకు సర్వే మొదలైంది,అందులో భాగంగా,శనివారం రోజున ముంజంపల్లి శానబండ,



పాతగూడూర్, సూరారం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో, రైతు భరోసా పథకం లో భాగంగా పంటల సాగు కి అనుకూలం గా లేని భూముల సర్వే ను వ్యవసాయ, రెవెన్యూ పంచాయతీ రాజ్ శాఖల సిబ్బంది కలిసి సంయు క్తంగా సర్వే నిర్వహించి, పరిశీలించి,సాగుకు అనుకూలంగా లేని భూముల వివరాలు నమోదు చేస్తున్నారు,.క్షేత్రస్థాయి సర్వేలో లే అవుట్లుగా మారిన భూములు, రోడ్లు,పరిశ్రమలు, ఇటుక బట్టీలు, రాళ్లు, రప్పలు, గుట్టలతో ఉండి,పంటలు సాగు చేయని భూములు, గుర్తించి రైతు భరోసా,జాబితా నుంచి తొలగిస్తారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు,సందీప్, మోనిక, లావణ్య, అలాగే రెవెన్యూ , పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు,

## పది విద్యార్థులకు దాతలచే అల్పాహారం

గొల్లపల్లి ప్రభాతవార్త :



10వ తరగతి విద్యార్థులకు శనివారం నుండి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా విద్యార్థులకు దాతల సహకారంతో అల్పాహారం అందిస్తున్నారు. గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో శనివారం నుండి విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జమున దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివి అత్యధిక మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి, కర్ణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి,నందయ్య, రాజనర్స య్య పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపాధి మరియు పునరావాస పథకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది ఇతరుల వాటి సాదారణ జీవనం గడపడానికి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు సేవా వ్యాపార ములను స్థాపించుకొని జీవనోపాది పొందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులు ఉపాధి మరియు పునరావాస పథకం ప్రవేశ పెట్టబడింది. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా రూపాయలు రూ.50,000/ సబ్సిడీ బ్యాంకు లింకేజి ద్వారా లక్ష రూపాయలు యూనిట్ కి 80,000/ వేల రూపాయలు సబ్సిడీ, 02 లక్షల రూపాయలు యూనిట్ కి 1,40,000 / రూపాయలు సబ్సిడీ,03 లక్షల రూపాయలు యూనిట్ కి 1,80,000/ రూపాయలు సబ్సిడీ అందుబాటులో ఉన్నాయి.

## ఘనంగా ఎంఈవోకు సన్మానం

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల విద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన పోతు ప్రభాకర్ ను ఈరోజు ధర్మారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో పాఠశాలల అభివృద్ధికి మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని,పిల్లల బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని ఉపాధ్యాయుల బాధ్యత ఎం ఈ ఓ గా నేను తీసుకుంటానని ఉపాధ్యాయులకు భరోసానిచ్చారు. దీనికై ఉపాధ్యా యులందరూ తనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, ఎస్. మల్లారెడ్డి నూతి మల్లయ్య,వేల్పుల రాజ్ కుమార్ ,జి.నాగరాజు, జనగామ రాజేష్, వి. రాజేందర్రెడ్డి,కోట శశిధర్, క్నాట మదునయ్య, శ్రీనివాసరెడ్డి జి.సంజీవ్ తదితర ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు సన్నాహక సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

ఎండపల్లి,ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 07, న హైదరాబాదులో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ధర్మపురిలో శనివారం నిర్వహిస్తున్న సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న ప్రజా గాయకుడు,బహుజన యుద్ధ నౌక, ఏపూరి సోమన్న కు మద్దతుగా ఎండపల్లి మండల ఎంఆర్ పీఎస్ అధ్యక్షులు చేన్న కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని,పలు గ్రామాల నుండి భారీ ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు డప్పు చప్పుళ్ళ తో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వర్గీకరణకు మద్దతుగా నిలవాలని కోరారు

## వ్యవసాయ యోగ్యం కాని భూములను జాబితా నుంచి తొలగించాలి

అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వేములవాడ రూరల్ , ప్రభాతవార్త:

చందుర్తి మండలాల్లో ఆకస్మిక తనిఖీ వేములవాడ రూరల్ ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా కు సంబంధించిన జాబితా నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను తొలగించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, చందుర్తి మండలం జోగాపూర్, వేములవాడ పట్టణంలోని 28, 29 వార్డులు, కోనరావుపేట మండలం ధర్మారంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులను గుర్తించి, వారికి ఆయా పథకాలు అందించాలని సూచించారు.జిల్లా పశు వైద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ , చందుర్తి తహసీల్దార్లు సుజాత, శ్రీనివాస్, విజయ్ ప్రకాష్ రావు, మహేష్, చందుర్తి, ఎంపీడీఓ ప్రదీప్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తాం - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ -ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ భూమి పూజ**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :





అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గతంలో ప్రజాపాలన సమయంలో పెట్టుకున్న దరఖాస్తులను ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని విప్ స్పష్టం చేశారు. జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లు వస్తూ ప్రత్యేక కోట కింద ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయడం జరుగుతుందని విప్ స్పష్టం చేశారు. ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా ఆయా ఆఫీసుల్లో దరఖాస్తు చేసి పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కాన్సెప్టే పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమేనని పేర్కొన్నారు. అధికారులు ఎవ్వరూ కూడా నిర్లక్ష్యం చేయకూడదనీ, సర్వే, గ్రామ, వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణనను చేపట్టడం జరిగిందని విప్ చెప్పారు. రాబోవు రోజుల్లో పేద ప్రజలకు మేలైన కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతామని ప్రకటించారు. తాను కూడా 21 నుంచి నిర్వహించే సభల్లో పాల్గొంటాననీ తెలిపారు. మోడల్ హౌసును వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టి మన ప్రాంత ప్రజలకు నమూనాగా చూపెట్టాలనీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, పి.డి.గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఎమ్మార్వో మహేశ్, ఎంపీడీవో ఎన్ మల్హోత్రా, హౌసింగ్ డిఈలు భాస్కర్, ముజఫర్, ఎంపీడీవోలు శ్రీనివాస్, ఎన్ మల్హోత్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు, ఓటములు సహజం

**-క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**- జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



గెలుపు, ఓటములు అనేవి సహజమని, క్రీడాకారులు ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొనికి ధృఢంగా ఉంటారని అన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం పెంపొందుతుందని అన్నారు. మన ప్రాంతం కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు పెట్టిందని పేరన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు. క్రీడాకారులు మ్యాట్లు కావాలని కోరగా, షాప్ చైర్మన్ శివ సేన రెడ్డితో మాట్లాడగా తప్పకుండా ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. గతంలో నూకలమర్రి గ్రామంలో స్టేట్ మీట్ నిర్వహించినప్పుడు శ్రీధర్‌బాబు వచ్చారని గుర్తు చేస్తూ మన ప్రాంతంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు రాములు, సెక్రటరీ తిరుపతి, పట్టణ సిఐ వీర ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సంఘ స్వామి యాదవ్, వకులాభరణం శ్రీనివాస్, కౌన్సెలర్లు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


# నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని గుర్తించి వినియోగించాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని గుర్తించి వినియోగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. యాంటి థెఫ్ట్ అలారం లాక్ ఫర్ హోం స్మార్ట్ సెన్సార్ అండ్ మ్యాగ్నెటిక్ యాంటి థెఫ్ట్ అలారం ఫర్ డోర్స్ అండ విండోస్‌పై ప్రజలకు శనివారం అవగాహన కల్పించి, నేరాల నియంత్రణ కోసం రాముగండం కమిషనరేట్ కార్యాలయంలో సిపి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపు చేయవచ్చని సిపి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉందని, చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటి వరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నాయని, అనునిత్యం మన జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉంటుందని, సరైన్ అలారాలు మీ ఇంటిలోనికి ఎవరైనా చొరబడటానికి ప్రయత్నించినట్లయితే వారి ప్రయత్నంను ఆపే ఒక సమర్థవంతమైన నిరోధకమని తెలిపారు. దీని బజర్ ఏకంగా 105 నుంచి 110 వరకు డిబితో మోగుతుందని, చాలా దూరం వరకు ఈ సౌండ్ స్పష్టంగా వినిపిస్తుందని, దీంతో ఎవరైనా లాక్, డోర్, విండో తెరిచే ప్రయత్నం చేస్తే వెంటనే అక్కడి నుంచి పారిపోయే పరిస్థితి ఉంటుందని తెలిపారు. అమెజాన్, ఫ్లిప్ కార్టు వంటి తదితర ఈ కామర్స సైట్స్‌లో ఈ యాంటి థెఫ్ట్ అలారంలు అందుబాటులో ఉన్నాయని, ధర కంపెనీని బట్టి రూ.300 నుంచి 500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్ తదితరులున్నారు.



# పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు

**- రోజంతా మండలంలో బిజి బిజీగా గడిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో శనివారం రోజున రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనుల్లో రోజంతా బిజి బిజీగా గడిపారు. ఇందులో భాగంగా నవాబుపేట గ్రామంలో అంగన్ వాడీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, కొండాపూర్ గ్రామంలో సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన, సుందరగిరి గ్రామంలో సీసీ రోడ్, డ్రైనేజీ, బీటి రోడ్ (సింగిల్) నిర్మాణానికి శంకుస్థాపన, చిగురుమామిడిలో సీసీ రోడ్, డ్రైనేజీ, బీటి రోడ్ (సింగిల్), బీటి రోడ్ డబుల్, నర్సింహులపల్లిలో అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఓపెన్ జిమ్ ప్రారంభం వంటి అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. వీరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ యోగ్యానికి అనువైన భూములకు రైతు భరోసా, పూర్తి స్థాయిలో త్వరలోనే రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి పైరవీలు ఉండబోవన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్ ఎం రమేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్స్ లో శనివారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ రూరల్ అర్బన్ మండలాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 18 లక్షల రూపాయల విలువగల చెక్కులను 108 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 81 వేల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తాం అని ప్రజలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా జగిత్యాల ప్రాంత నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు ఎమ్మార్వోలు శ్రీనివాస్ రామ్మోహన్ మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి నాయకులు సురేందర్ రావు బాల ముకుందం మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బీర్పూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రభాత వార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఇటీవల విడుదల అయిన 1 టీఎంసీ నీటి ప్రవాహాన్ని పరిశీలించడానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రేకులపల్లి లో గోదావరి పరివాహక ప్రాంతాలలో పర్యటన చెసి పరిశీలించి చూశారు. ఈ నీటితో పాటు కడెం నీరు కింది సాగు నీరు కాల్వల ద్వారా గోదావరి లో నీరు కలిసి రైతులకు కలిసి వస్తుంది అని తెలిపారు. రైతులకు 1 టీఎంసీ నీరు అందించినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నీరు విడుదలకు కృషి చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి బీర్పూర్ మండల రైతులు , బీర్పూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీర్పూర్ సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేర్పూరి సుభాష్ యాదవ్, రామచందర్ రెడ్డీ, మండల ఉపాధ్యక్షులు ఏ ఎం సీ డైరక్టర్ జోగిరెడ్డీ, మాజి యూత్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ గౌడ్, మాజి జెడ్పీటీసీ ముక్క శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా నియోజకవర్గ బీర్పూర్ మండల జగిత్యాల రూరల్ అధ్యక్షులు వివిధ హోదాలో ఉన్న యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సంక్షేమ పథకాల పై పరిశీలన

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో, 14



రెవెన్యూ గ్రామాల్లో ప్రజా సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఆహార భద్రత కార్డుల పై మూడవ రోజు అధికారులచే ముమ్మరంగా పరిశీలన కొనసాగుతుంది. ఇటీవల కులగణన సమగ్ర సర్వే ఆధారంగా గుర్తించిన కుటుంబాల ఆర్థిక స్థితి పై పారదర్శకంగా సర్వే నిర్వహణను పర్యవేక్షకులు ఎంపిడిఓ శ్రీధర్, తహశీల్దార్ జి. శ్రీనివాస్ లు మూడు రోజులు వరుసగా పర్యవేక్షించినట్లు వారు " ప్రభాత వార్త" తో శనివారం తెలిపారు.

## వైకుంఠధామం పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో వైకుంఠధామం పనులను శనివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్



తక్కల్లపల్లి రాజేశ్వర రావు పరిశీలించారు. అనంతరం పెద్దంపల్లికి వెళ్లే మూల మలుపు వద్ద రోడ్డుకి ఇరువైపులా పెరిగిన చెట్ల వల్ల వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని, దగ్గరుండి రోడ్డు కన్పించేలా చెట్లను పరిసరాలను తొలగించి వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తోపాటు స్థానిక కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, కౌన్సిలర్ గాజుల భాస్కర్, మాజీ ఎంపిపి మమతా దుర్గాప్రసాద్, పర్లపల్లి రమేష్, నిమ్మల శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పివి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కలెక్టర్ కు వినతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పివి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి శనివారం పివి సేవా సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ మేధావి అయిన పివి కి మనం సరైన గుర్తింపు, గౌరవం ఇవ్వడానికి ఆయన విగ్రహం ఏర్పాటు చేయడానికి తలపెట్టామని, దానికి సహకరించాలని ఆ వినతి పత్రంలో కోరారు. కలెక్టర్ సైతం విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మనోజ్ కుమార్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీ కి శనివారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తీరును ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శిస్తుండడంతో కాంగ్రెస్ వారు తట్టుకోవడం



లేదని అన్నారు. అందుకే కౌశిక్ రెడ్డి పై ఇప్పటికి 30 కేసులు పెట్టారని, కేసులకు భయపడేది లేదని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తూనే ఉంటారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు హుందా గా వ్యవహరించాలని, చిల్లర పనులు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, మక్కపల్లి కుమార్, కేసిరెడ్డి లావణ్య, ఆలేటి సుశీల, సీనియర్ నాయకులు గందే శ్రీనివాస్, వర్దినేని రవీందర్ రావు, మొలుగు పూర్ణచందర్, కొండ్ర నరేష్, ఎండి. ఇమ్రాన్, అంమ్జాదుల్లా ఖాన్, పంజాల శ్రీధర్, సతీష్, కోహెడ శ్రీదేవి, కమలాకర్, దాసరి తిరు పతి, ప్రతాప కృష్ణ, అన్నయ్య, లింగం వివేక్, మక్కపెల్లి రమేష్, మేడిపల్లి వివేక్, దిల్ శ్రీను, మొలుగు శీను, బొంగోని సంతోష్ పాల్గొన్నారు.

## పేదల భూముల అన్యక్రాంతంపై తహశీల్దార్ కు ఫిర్యాదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:


జమ్మికుంట మండలం కోరపల్లి, వెంకటేశ్వర పల్లె గ్రామంలోని పేద దళితుల భూమి అన్యాయంగా అక్రమంగా గతంలోని సాధాబైనామా ధరణి వచ్చిన క్రమంలో అక్రమంగా 13బి లు సృష్టించి దాదాపు 20 నుండి 30 ఎకరాల భూమిని బోయిని సమ్మయ్య అనే వ్యక్తి తాను 20 సంవత్సరాలు నుండి ఇదే పనిగా పెట్టుకొని పేదల భూములను వారి తెలియకుండా 13బి లు తయారుచేసి ఇన్ని రోజులు ఈ అక్రమ పట్టాల ద్వారా రైతుబంధు పొందుతూ ఇదే భూములను రియల్ ఎస్టేట్ లో వ్యాపారులకు అమ్మే పనిగా పెట్టుకొని పేద దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. కోరపల్లి, వెంకటేశ్వర పల్లెలోని దళితులు కాయ కష్టం చేసి గతంలో దొరలు భూస్వాముల దగ్గర నుండి కొనుగోలు చేసి వీళ్ళు పట్టా ఎలా చేసుకోవాలో తెలియక కేవలం భూమి పై పంట పండించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. బోయిన సమ్మయ్య కోరపల్లి సర్పంచ్ గా ఉన్న సమయంలో తన యొక్క అధికారాన్ని అడ్డుపెట్టుకొని తాను తెలివిగా అధికారులను మచ్చిక చేసుకుని గతంలో ఏవైతే వ్యవసాయ భూములు ఆన్‌లైన్ లో కాకుండా పట్టాలు కాకుండా ఉన్నాయో వాటినే తన పనిగా పెట్టుకొని అనేక చోట్ల భూములను తనపై తన కుటుంబ సభ్యులపై అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇట్టి భూములను చేతులు మారుస్తూ వ్యవహరిస్తున్నాడని దీని విషయంపై స్థానిక జమ్మికుంట తహశీల్దార్ ఇతని యొక్క భూభాదితులందరూ కలిసి ఒక మెమోరండం ఇవ్వడం జరిగింది.



# డబ్బులు ఎవరికి ఊరికే రావు..

## హన్మకొండ లో లలిత జువెల్లర్స్ నేడే ప్రారంభం..

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త. జనవరి 18.




డబ్బులు ఎవరికి ఊరికే రావు అంటూ మహిళా లోకం మనస్సు దోచుకొని నేడు హన్మకొండ మహిళల కోసం లలిత జువెల్లర్స్ మార్ట్ ను ప్రారంభించనున్నారు. ప్రారంభానికి ప్రత్యేక ఆకర్షణ గా సినీ నటులు పిలవకుండా తానే ఒక బ్రాండ్ అంబాసిడర్ గా పేరు తెచ్చుకున్న కిరణ్ కుమార్ లోకల్ ప్రముఖుల తో షో రూం ప్రారంభించనున్నారు. అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి ,స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు ప్రారంభించనున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ వెంకటేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాష్, డిసి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, డి డబ్లూఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన వరంగల్ సిపి

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త :

మూడవ వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 క్రీడా పోటీల్లో భాగంగా రెండవ రోజు శనివారం కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్స్ పాఠశాల మైదానంలో సెంట్రల్ జోన్, ఆర్మ్డ్ పోలీస్ విభాగాల మధ్య నిర్వహిస్తున్న ఫుట్ బాల్ మ్యాచ్ ను సిపి అంబర్ కిశోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సిపి ఆటగాళ్లను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కలిసి ఫుట్ బాల్ మ్యాచ్ ఆడారు.

